
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 10, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




# ఐదు, రెండొందల నోట్లు రద్దు

## డిజిటల్ కరెన్సీ పెట్టండి : బాబు డిమాండ్

అమరావతి,మహానాడు: కొందరు గత ఐదేళ్లుగా తమ అవినీతి సంపాదనతో వ్యవస్థలను కొనుగోలు చేయాలని చూస్తున్నారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. వీరి వద్ద పోగుబడిన 500, 200 రూపాయల నోట్ల రూపాయలే ఆ వ్యవస్థల కొనుగోలు సాహసానికి కారణమని స్పష్టం చేశారు. అందువల్ల తక్షణమే 500, 200 రూపాయల నోట్లు రద్దు చేసి, డిజిటల్ కరెన్సీని అమలులోకి తీసుకురావాలని బాబు డిమాండ్ చేశారు.








# తారక రాముడి 'జగన్బాధ'!

(మార్తి సుబ్రహ్మణ్యం)

'తా దూర సందులేదుగాని మెడకో డోలు'.. బీఆర్ఎస్ ఉత్తరాధికారి కేటీఆర్, తాజాగా జగన్ ఓటమిపై చేసిన వ్యాఖ్య విన్నవారికి ఈ వ్యాఖ్య గుర్తుకురాక మానదు. తన గడీలో చేపల పులుసు-రాగి సంకటి నాటు కోడి పులుసు తిన్న ఖాసు దోస్తు, జగన్‌రెడ్డి ఓటమి కేటీఆర్‌కు ఆశ్చర్యం కలిగించిందట. అసలు జగనన్న ఎందుకు ఓడిపోయాడో తారక తమ్ముడికి ఇప్పటికీ అర్ధం కావడం లేదట. 40 శాతం మంది ఓటర్లు, జగనన్నకు ఓట్లు వేయడం మామూలు విషయం కాదట. పవన్ విడిగా పోటీ చేస్తే కథ వేరే లెక్కట. షర్మిలను పావుగా వాడుకున్నారట. ప్రతిరోజూ జనంలో ఉండే కేతిరెడ్డి ఓడిపోవడం కూడా ఆశ్చర్యంగా ఉందట. ఎన్నో మంచిపనులు చేసిన జగన్ ఓడిపోవడమేమిటి చెప్మా అని తారకరాముడు తన్లాడుతున్నరు.

ఇంతకూ ఇవన్నీ చెప్పింది ఎక్కడంటే.. ఢిల్లీల. అక్కడికెందుకు వెళ్లారంటే..బతుకమ్మను ప్రమోట్ చేసిన తెలంగాణ చెల్లి కవితమ్మను, తీహార్ బందిఖానాలో చూసేందుకు! 'నువ్వు లేకుండానే బతుకమ్మ నిర్వహిస్తరంట. ఏం ఫికర్ చేయకు. బే ఫికరుగుండు. బయటకొస్తవులె. నాయన చూసుకుంటుండులె. వచ్చినంక భారీ ఎత్తున మనమే బతుకమ్మ చేద్దంలె' అని చెల్లెమ్మకు ధైర్ణం చెప్పి వచ్చిన తారకరామన్న.. మీడియా ముచ్చటిలో ఆంధ్రా పాలిటిక్స్ గురించి మాట్లాడిండు. అదీ అసలు పాయింటు.

అందులో తార కరాముడి తలపులనిండా జగన్నాధుడుడే ఉన్నట్లు తేలింది. అక్కడ అధికార వియోగం అనుభవిస్తున్న జగనన్ననేమో, పులివెందులలో ఎంచక్కా చక్కర్లు కొడుతున్నారు. నెల్లూరు జైలుకెళ్లి ఈవీఎంను నేలకేసికొట్టిన స్వాతంత్ర్య సమరయోధుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఓదార్చారు. భార్య భారతమ్మ కూడా భర్త ఓటమి లెక్కతో పనిలేకుండా, తన వ్యాపారాల లెక్కలు తాను చూసుకుంటున్నారు.

కానీ తన ఉప్పు తిన్న జగనన్న ఓటమినే తారకరాముడు తట్టుకోలేకపోతున్నారు.

తెలంగాణలో ఎలాగూ ఓడిపోయాం. కనీసం ఆంధ్రాలో తనకు దేవుడిచ్చిన బ్రదర్ గెలిచి ఉంటే, కథను అటుంచి నరుక్కువద్దామన్నది 'కారు' ఓనర్ల కల. అందుకే జగనన్న ఎందుకు ఓడిపోయారో ఇప్పటికీ అర్ధం కానంతగా, ఆయన అంతర్మథనం రగిలిపోతోందని తారకరాముడి మాటలే చెబుతున్నారు. మరి 'డాడీ చెప్పులో కాలు పెట్టి పాలిస్తే' అంతకుమించిన ఫలితాలు, ఎలా వస్తాయన్న దిశగా తారకరాముడు ఆలోచించి ఉంటే, జగనన్న ఓటమికి కారణాలు తెలిసేవి. పోనీ ఆంధ్రాలో తన వ్యాపార మిత్రులకు ఫోన్ చేసి అడిగినా వాళ్లే చె ప్పేవారు.

ప్రజలు..ప్రజాప్రతినిధులను కలవకుండా.. మంత్రులకు అపాయింట్‌మెంట్లు ఇవ్వకుండా.. సహచరులతో సంప్రదించకుండా..మీడియాతో మాట్లాడకుండా, గడీలలో కూర్చుని సొంత

మిగతా.. 2లో




- జగన్ జమానాలో విద్యుత్ రంగం సర్వనాశనం
- విద్యుత్‌సంస్థలకు లక్షా 29 వేల కోట్ల బకాయిలు
- పోలవరం పవర్ ప్రాజెక్టు ఆలస్యంతో 4,700 కోట్లు నష్టపోయాం
- ఐదేళ్లలో ప్రజలపై 32,166 కోట్ల భారం
- గృహ వినియోగదారులపై 8,180 కోట్ల భారం
- విద్యుత్‌రంగంపై శ్వేతపత్రంలో సీఎం చంద్రబాబునాయుడు

# విద్యుత్ రంగం అప్పుల కుప్ప


విజయవాడ,మహానాడు:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేశారు. విద్యుత్ సంస్థలకు రూ.1 లక్షా 29 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన.. జగన్ ఐదేళ్ల పాలనలో విద్యుత్ సంస్థలకు రావలసిన అప్పులు, చేసిన అప్పులు, ప్రజలపై వేసిన భారం తదితర అంశాలను వివరించారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చినందుకు తాను ఓడిపోయినా, తర్వాత పాలకులు దాని వల్ల లబ్ధిపొందారని గుర్తు చేశారు. తన విద్యుత్ సంస్కరణలను వైఎస్ కొనసాగించారన్నారు.

ఈ సందర్భంగా చంద్రబాబు ఏమన్నారంటే... పెత్తందారులు, పేదవారికి పోటీ అని చెప్పేవాడు. ఈ పెత్తందారీ పాలనలో పేదవాడు ఎలా నలిగిపోయాడో అందరికీ తెలిసింది. చేతకాని పరిపాలన కారణంగా మొత్తం విద్యుత్ సంస్థలు దెబ్బతిన్నాయి. అసమర్థుడు జగన్ కారణంగా మొత్తం రూ.47,741 కోట్లు నష్టపోయాం.

తిక్కలోడు తిరణాల వెళితే ఎక్కను, దిగను సరిపోయిందట. జగన్ పాలన కూడా అలానే ఉంది. పోలవరం పవర్ ప్రాజెక్టు జాప్యం

మిగతా.. 2లో






# పోలవరంపై వర్మ అసంబద్ధ వ్యాఖ్యలు

- బాబును అప్రతిష్ఠపాలు చేసే వ్యాఖ్యలెందుకు?
- నాణ్యతాలోపం వల్లే డయాఫ్రంవాల్ కూలిందంటారా?
- కేంద్రమంత్రి వ్యాఖ్యలు ఎవరికి మేలు చేయడానికి?

ఖమ్మం,మహానాడు:

ఏపీకి చెందిన బీజేపీ కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, పోలవరం ప్రాజెక్ట్ గురించి వైసీపీ నాయకుల మాదిరిగా, కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. డయాఫ్రమ్ వాల్ నిర్మించింది 2014-19లో ఆనాటి టీడీపీ ప్రభుత్వమే అని, నాణ్యతాలోపం వల్లనే డయాఫ్రమ్ వాల్ కూలిందని, చంద్రబాబు ని బద్నాం చేసే విధంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇది జాతీయ ప్రాజెక్ట్. అయినప్పటికీ చంద్రబాబు విజ్ఞప్తిని మన్నించి, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించిందని, ఆయన సరిగ్గా నిర్మించలేక పోయారని అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పై ఆరోజు వైసీపీ నాయకులు నానా యాగీ చేస్తూ వుంటే, పార్లమెంట్

మిగతా.. 2లో





## అసలు అస్మదీయులెవరు?

# తస్మదీయులెవరు?

- ఇంకా లూప్‌లైన్‌లో 50 మంది జగన్‌రెడ్డి పోలీసు బాధితులు
- జీతాలు లేకుండా వీఆర్‌లో ఏళ్లపాటు మగ్గిన పోలీసు అధికారులు
- అందులో కమ్మవర్గానికి చెందిన వారే ఎక్కువ
- ప్రభుత్వం మారినా మారని పోస్టింగుల తీరు
- మంత్రి అచ్చెన్న అన్నయ్య కూడా ఇంకా లూప్‌లైన్‌లోనే
- రామతీర్థంలో బాబుపై కేసులు పెట్టిన అధికారికి పోస్టింగ్
- బాబు కాన్వాయ్‌కు లారీలు అడ్డుపెట్టిన వారికి అందలం
- సోషల్‌మీడియాలో వచ్చిన తర్వాతనే మాతంగి అవుట్
- ఇంకా ఎన్నికలప్పటి అధికారులే కొనసాగుతున్న వైచిత్రి
- తెలుగు తమ్ముళ్ల అసంతృప్తి

(ఎ.బాబు)

విజయవాడ: వారికి గత చంద్రబాబు సర్కారులో డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలుగా పనిచేయ డమే శాపమయింది. ఎన్నికల ముందయితే ఈసీనే కొందరిపై వేటు వేసింది. జగన్‌రెడ్డి సీఎం అయిన వెంటనే వారందరినీ వేటాడి-వెంటాడి మరీ లూప్‌లైన్‌కు పంపించారు. అసలు పోలీసు శాఖలో ఎన్ని విభాగాలు ఉంటాయో కూడా తెలియని చోటకు విసిరేశారు. కొన్ని డజన్లమందికయితే అసలు పోస్టింగులు లేక వీఆర్‌లోనే మగ్గిపోయారు. దానితో జీతాలు నిలిచిపోయాయి. ఆమాట కొస్తే.. డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావుదీ అదే విషాదం.ఆయనకు ఇప్పటికీ రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, సస్పెన్షన్ నాటి జీతాలు అందలేదట. అది వేరే విషయం.

మిగతా.. 2లో



## ఇంకా మీ అహంకారం

# తగ్గలేదా?

- కేటీఆర్ వ్యాఖ్యలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి కౌంటర్

హైదరాబాద్,మహానాడు:

బీఆర్ఎస్ పాలనలో తండ్రి ఫామ్ హౌస్‌కు, కొడుకు కలెక్షన్ హౌస్‌కు పరిమితమయ్యారు. తెలం గాణ ప్రజలు మిమ్మల్ని కాళ్ల కింద పడేసి తొక్కినా, మీ సొంత చెల్లెలు కవిత జైలులో మగ్గుతున్నా, మీలో అహంకారం తగ్గకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఆ అహంకారాన్ని ఆత్మవిశ్వాసంగా భావించ డంతో మీ కళ్లకున్న పొరలు ఇంకా తొలగనట్టుంది. ఆ పొగరుతోనే ఆంధ్రప్రదేశ్ నాశనమైపోవాలని కోరు కున్నారు. జగన్ లాంటి నియంత చేతిలో ఏపీ మరో ఐదేళ్లు నలిగిపోవాలని ఆశించారు. అందుకే తెలంగాణ ప్రజలు మీకు ముందుగానే గుణపాఠం చెప్పారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులో జైలుకు పంపినప్పుడు మీరు వ్యంగ్యంగా పెట్టిన ట్వీటే మీ కొంప ముంచిందని గుర్తుంచుకోండి.

## జాతీయ రహదారుల

# నిర్మాణానికి పూర్తి సహకారం

- ఆర్‌ఆర్‌ఆర్‌కు సహకరించండి
- హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే మొదలుపెట్టండి..
- ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయన

మిగతా.. 2లో




వ్యవసాయానికి ఊతమివ్వండి

3లో



వంట గ్యాస్‌తో ఈకేవైసీ లింక్ ఎలాంటి చివరి తేదీ లేదు

4లో



నూతన ఒరవడి సృష్టిస్తున్న నారా లోకేష్ "ప్రజాదర్బార్"

5లో



డ్రగ్స్ నియంత్రణకు కమిటీ వేస్తే కాకాణికి అంత ఉలుకెందుకో?

6లో



మెగా డీఎస్సీ ఎక్కడ? సీఎంగారూ!

8లో



తెలుగు వారందరూ బాగుండాలని కోరుకున్నా

8లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

2

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 10, జులై 2024

# తారక రాముడి 'జగన్బాధ'!

(మొదటిపేజీ తరువాయి..)

నిర్ణయాలు తీసుకుంటే, కేసీఆర్ కే కాదు.. ఆయన పాలనను జిరాక్సు తీసుకుని పరిపాలించిన జగన్‌కూ భంగపాటు తప్పదని, అమెరికాలో చదివొచ్చిన తారకరాముడు తెలుసుకోకపోవడమే హాశ్చర్యం.

తానొక దొరనని, తన బాధ ప్రపంచం బాధగా.. తాను నవ్వితే ప్రపంచం నవ్వాలి. తానేడిస్తే ప్రపంచం ఏడవాలన్న 'దొర'హంకార పోకడలు పుట్టిముంచుతాయన్న గుణపాఠం.. తెలంగాణకే కాదు, ఆంధ్రాకూ అప్లికబుల్ అవుతుంది. ఎందుకంటే ప్రజలను కట్టు బానిసల లెక్క. పథకాలు విసిరేస్తే పడి ఉంటారన్న నియంత ఎత్తులు, ప్రజాగ్రహానికి చిత్తవుతాయని రాకుమారుడు ఇంకా తెలుసుకోకపోవడమే వింత..

ప్రజలకు మంచి చేసినా ఓడించారనడమంటే, ప్రజల నిర్ణయాన్ని తప్పు పట్టడమే లెక్క. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమికి, తమ వైఫల్యాలే కారణమన్న కేటీఆర్ నిజాయితీ వ్యాఖ్యలు మెచ్చదగ్గవే. కానీ బ్రదర్ జగన్ మాత్రం.. తప్పును ఈవీఎంలపై నెట్టేస్తున్న వైచిత్రి. ఇక్కడ కేటీఆర్.. బ్రదర్ జగన్ ఓటమిపై ఆశ్చర్యపోతుంటే, అక్కడ మంత్రులు–ఎమ్మెల్యేలుగా చేసిన వారేమో.. జగన్‌ను ఎవరూ కలవకుండా ఒక ధనంజయరెడ్డి, ఒక సజ్జల రామకృష్ణారెడ్డి శిఖండుల మాదిరి అడ్డుకున్నారని, ఓపెన్‌గా చెబుతున్నారు. తాము సంక్షేమాన్ని ఇచ్చామే తప్ప, అభివృద్ధి చేయలేదని వారే ఒప్పుకుంటున్న పరిస్థితి.

అంటే.. సేమ్ టు సేమ్ ఇక్కడ తెలంగాణలో డాడీ పదేళ్లు ఎలా పాలించారో, అక్కడ బ్రదర్ జగన్‌రెడ్డి కూడా అదే దొరతనం ప్రదర్శించారని అర్ధం చేసుకోవాలి కదా?! తెలంగాణలో డాడీ కూడా ఆయనకు ఎవరైనా కలపడితే తప్ప, ఎవరినీ కలవరు. సరే.. ఇప్పుడంటే ఎమ్మెల్సీలు–ఎమ్మెల్సీలు జారిపోతుంటే విధి లేక పిలిచి ముచ్చట్లాడుతున్నారు. లేకపోతే వారికి ఏపీలో సజ్జల, ధనంజయరెడ్డి ఎలా దిక్కో.. ఇక్కడ ఒక కేటీఆర్, ఒక సంతోషే దిక్కయ్యేవాళ్లు. అది వేరే కథ.

మీడియా విషయంలో తెలంగాణ జాతిపిత, బ్రదర్ జగన్‌రెడ్డి కంటే కొంత మేలు. కనీసం తనకు తోచినప్పుడయినా మీడియాతో భేటీ అవుతారు. అఫ్‌కోర్స్.. తనకు నచ్చని ప్రశ్నలు వేస్తే గయ్యిమంటారనుకోండి. అది వేరే విషయ. కానీ ఆంధ్రాలో తన బ్రదర్ జగన్‌రెడ్డి, కనీసం మీడియా మొఖం కూడా చూడరు. ఆయన మాట్లాడితే వారికి అదే మహద్భాగ్యం.

లీకులూ గత్రాలూ.. సేమ్ టు సేమ్ బీఆర్ఎస్ స్కూలే. టీచర్లు వేరయినా అదే సిలబసు. ఇన్ని మాటలేల?.. ఆంధ్రాలో బ్రదర్ జగన్‌రెడ్డి ఎందుకు ఓడిపోయారో .. ఓసారి ఓ కూకట్‌పల్లికో, ఏ మియాపూర్‌కో, లేకపోతే ఏ అమీర్‌పేటకో వెళ్లి ఓ చెవి పడేస్తే.. తారకరాముడికి వీజీగా అర్ధమవుతుంది.

# అసలు అస్మదీయులెవరు? తస్మదీయులెవరు?

(మొదటిపేజీ తరువాయి..)

ఇక గత చంద్రబాబు సర్కారులో పనిచేసిన సీఐల విషాదమయితే చెప్పాల్సిన పని లేదు. వారికీ పోస్టింగులు లేవు. ఏళ్ల తర్వాత ఇచ్చినా అవి కూడా లూప్‌లైన్ పోస్టింగులే. వీరిలో చాలామంది, 'జగన్‌రెడ్డి ప్రేమించే కమ్మ





సామజికవర్గం' వారు కావడమే కారణం. మరి పాలన మారింది. పాలకులు మారారు. మళ్లీ చంద్రబాబునాయుడే సీఎం అయ్యారు. ఇంకా ఎన్నికల ముందు పనిచేసిన డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీ, సీఐ, ఎస్‌లే ఉన్నారు. జగన్‌రెడ్డి బాధితులు మాత్రం చకోరపక్షుల్లా పోస్టింగుల కోసం ఎదురుచూస్తున్నారు.

అందులో ఇప్పుడు ప్రమోషన్లు వచ్చి ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డీఐజీ, ఐజీ స్థాయిలో లూప్‌లైన్లలో మగ్గుతున్న వారూ ఉన్నారు. అసలు జగన్‌రెడ్డి బాధితుడైన మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావుకే దిక్కులేకపోతే.. ఇక కిందిస్థాయి అధికారుల గోడు పట్టించుకునేదెవరు?.. అట్టుకు అట్టున్నర తినిపిస్తామన్న రెడ్‌బుక్ ఏమైంది? ఇదీ ఇప్పుడు తెలుగు తమ్ముళ్ల వేదన.

ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీకి సన్నిహితులంటూ దాదాపు 50 మందికి పైగా డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, లను పోస్టింగ్ లు రెడ్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. కొంతమంది అధికారులకు 16 నెలల పాటు అసలు పోస్టింగ్ ఇవ్వకుండా డీజీపి ఆఫిస్ అటాచ్ పేరుతో జీతం రాకుండా చేసి వాళ్ళతో అడ్డమైన చాకిరీ చేయించారు. వీళ్లలో ఒకే సామాజిక వర్గం వారు సింహ భాగం ఉన్నారు.

కొంతమందికి ప్రాధాన్యమైన పోలీస్ ట్రెయినింగ్ కాలేజ్, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కాలేజి, ఏపీ ఎస్పీ బెటాలియెన్, ఇలా అసలు పోలీస్ ఉద్యోగం లో ఇటువంటి పోస్టులు ఉంటాయని కూడా తెలియని పోస్టుల్లో కూర్చోపెట్టారు. అంటే ఈ ఐదేళ్ళ కాలంలో వాళ్ళు డీఎస్పీలుగా పని చేసినట్లు బాహ్య ప్రపంచానికి తెలీదు.

ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయింది. నెల రోజులు దాటింది.

రాష్ట్ర స్థాయి లోఉన్న డీఎస్పీ పోస్టుల లో ఎవరున్నారు.. పోస్టులు లేకుండా ఇబ్బంది పడ్డ వారు ఎవరు ఆనే సమీక్ష కూడా జరగలేదు. మరోపక్క ఇప్పటి వరకు వైసిపి తో అంట కాగి, టీడిపి నీ, కార్యకర్తలను , నాయకులను ఇబ్బంది పెట్టిన వారి లెక్కలు తేల్చే పరిస్థితి కనపడటం లేదు.

కనీసం రెడ్ బుక్ లో పేర్లు ఉన్న అధికారుల పై చర్యలు తీసుకోవడం లేదు. కేవలం కొంత మంది సీనియర్ ఐపీఎస్ లను పక్కన పెట్టి వదిలేశారు. సందట్లో సడే మియా అన్నట్లు, కొందరు అధికారులు ప్రభుత్వ పెద్దల అండతో మంచి పోస్టింగ్‌లలో దూరుస్తున్నారు.. ఐదేళ్లు అధికార పార్టీతో అంట కాగిన వాళ్ళు మళ్ళీ మంచి పోస్టుల్లోకి వెళ్లేందుకు నాయకులను కాక పడుతున్నారు.

### కొన్ని ఉదాహరణలు..

పులిపాక అనిల్ కుమార్ డీఎస్పీ. గ్రూప్ 1 ఆఫీసర్.. గౌతమ్ సావంగ్ దగ్గర రెండేళ్లు ఓఎస్డీ ..

తర్వాత ఆయనకు సావంగ్ విజయనగరం డీఎస్పీ పోస్టింగ్ ఇచ్చారు.

రామతీర్థం ఇష్యూ అపుడు బాబు మీద కేసులు పెట్టారు. అదే సమయంలో వీసా రెడ్డి కి రాచ మర్యాదలతో రామ తీర్థం తీసుకు వచ్చా రు. బాబు కాన్వాయ్ కు లారీ లు అడ్డు పెట్టిన ఘనుడు ఆయన.

ఇపుడు సదరు అనిల్ కుమార్ నీ హోంమంత్రి ఓఎస్డీ గా వేయించుకున్నారు. ఆ పోస్టు కోసం లూప్ లో ఉన్న కొందరు అధికారులు ప్రయత్నాలు చేసినా ఫలితం దక్క లేదు.

ఇది శాంపిల్.. అచ్చెన్నాయుడు సొంత అన్న ప్రభాకర్ డీఎస్పీ గా గత 5 ఏళ్లు లూప్ లైన్ లో ఉన్నాడు.. ఇపుడు కూడా విశాఖపట్నం ఎస్పీ (లూప్‌లైన్) ఇచ్చారు అంట. 4 నెలల్లో ఆయన రిటైర్ అవుతున్నారు.

టీడిపి నాయకులను కొట్టి ఇబ్బందుల పాలు చేసిన మాతంగి శ్రీనివాస్ అనే సీఐ కి తుళ్ళూరు పోస్టింగ్ ఇచ్చేశారు. పార్టీ నాయకులు ఆ విషయం మీద లోకేష్ కి ఫిర్యాదు చేస్తే నాలుక కర్చుకుని, అతన్ని వెంటనే అక్కడి నుంచీ పంపేశారు.

ఇప్పటికైనా ఎవరు అస్మదీయులు, ఎవరు తస్మ దీయులు అనే అంశాన్ని సమీక్షించాల్సిన ఆవశ్యకత ఉంది.


### ఏం జరుగుతోంది?

కొత్తగా కొలువుతీరిన కూటమి సర్కారు, ఎవరు అస్మదీయులో ఎవరు తస్మదీయులో తెలుసుకోలేక తికమక పడుతోంది.

ఫలితంగా గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో జగన్ విధేయ అధికారులుగా పనిచేసిన వారంతా, తిరిగి దొడ్డిదారిన మెయిన్ లైన్‌లోకి వస్తుండటం.. కూటమి కార్యకర్తలను ఆగ్రహ







పరుస్తోంది. ఇటీవల సీనియర్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ ద్వివేది, ఆ తర్వాత తుళ్లూరు సిఐ శ్రీనివాసరావు నియామకాలు కార్యకర్తల కన్నెర్రకు గురి చేశాయి. తాజాగా సీఎంవో కార్యదర్శి ప్రద్యుమ్న.. వైసిపిలో కీలకంగా పనిచేసిన న్యాయవాది అమర్నాథ్ రెడ్డికి, తిరుపతి లేఖ సిఫార్సు చేయడం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. వైసిపి సర్కారులో కీలక పాత్ర పోషించిన న్యాయవాదికి సీఎంవో కార్యదర్శి ఏ విధంగా తిరుపతి లెటర్ ఇస్తారని టిడిపి కార్యకర్తలు, సోషల్ మీడియాలో నిలదీస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

## అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా నియమితులైన ఇవన సాంబశివ ప్రతాప్



**పశ్చిమ గోదావరి,మహానాడు:**
పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, తిల్లపూడి గ్రామానికి చెందిన సాంబశివ ప్రతాప్ ఉమ్మడి హైకోర్టులోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోనూ సీనియర్ న్యాయవాదిగా సేవలు అందిస్తున్నారు. బీఎస్సీ బీఎల్, డి.పి.ఎం పూర్తి చేశారు. ఉన్నత న్యాయస్థానంలో40 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేసిన అనుభవం ఉంది. 1996 – 2002 మధ్య మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా ఆంధ్రా రీజన్ మున్సిపాలిటీలకు సేవలు అందించారు.

# 16న సీఎం చంద్రబాబు కేబినెట్ సమావేశం



**అమరావతి,మహానాడు:**
ఈ నెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు సెక్రటేరియట్‌లోని ఫస్ట్ బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, ఎన్నికల హామీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్ సమావేశంలో చర్చించే అంశాలను ఈ నెల 11న సాయంత్రం 4 గంటలలోపు శాఖల వారీగా అందజేయాలని అధికారులను ఆదేశించింది ప్రభుత్వం. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా ఇతర మంత్రులు పాల్గొననున్నారు.

# చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం



**వినుకొండ, మహానాడు:**
వినుకొండ పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాలాభిషేకం చేశారు. ఉచిత ఇసుక పథకం అమలు సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో కలిసి పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్‌లో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, సీపీఐ నాయకులు షైదా, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# పోలవరంపై వర్మ అసంబద్ధ వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి..)

సాక్షిగా కేంద్రం ఒక ప్రకటన కూడా చేసింది. ఆరోజు కూడా కేంద్రంలో అధికారంలో వుంది బీజేపీనే కదా?

పోలవరం ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టంగా ప్రకటిం చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి అవగాహన లేని వ్యక్తులు, అది కూడా బీజేపీ నాయకులు ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా వున్న విషయం కూడా స్పృహలో లేనట్లు, మిడిమిడి జ్ఞానంతో వ్యాఖ్యలు చేస్తూ వుంటే, మనం చూస్తూ కూర్చోవాలా?

ఇక్కడ ఆయన ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఆనాటి ప్రభుత్వం ఏపీలో కూడా బీజేపీతో కూడిన కూటమి ప్రభుత్వమే. కేవలం 2018లో మాత్రమే, టీడీపీ బీజేపీతో విభేదించి చంద్రబాబు బయటకు వచ్చారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని కేంద్ర జల వనరుల శాఖ కూడా పర్యవేక్షణ చేసింది. మున్సిపల్ కౌన్సిలర్‌గా కూడా సొంతంగా గెలవలేని వ్యక్తికి.. కేంద్ర ప్రభుత్వంలో కేంద్ర సహాయమంత్రి హోదా వచ్చేసరికి.. విషయజ్ఞానం లేక, బీజేపీ, టీడీపి రెండూ కూటమిలో వున్నాయి అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకుండా, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటి? ఆయన ఎవరికి మేలు చేయాలని అనుకుంటున్నాడు?

బీజేపీ కేంద్ర పెద్దలు ఇలాంటి వ్యక్తిని కేంద్ర మంత్రివర్గంలో కొనసాగిస్తే, జాతీయ స్థాయిలో బీజేపీ పరువు అత్యంత వేగంగా మంట గలిసి పోవడం ఖాయం. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు షాక్ ఇచ్చినప్పటికీ, వారిలో మార్పు రాకపోతే, 2029 ఎన్నికల్లో, కాంగ్రెస్ తో కూడిన ఇండియా కూటమి 400 స్థానాల్లో ఘన విజయం సాధిస్తుంది. ఒకప్రక్క టీడీపీ మద్దతుతో కేంద్రంలో పాలన చేస్తూ, సోయి లేకుండా చంద్రబాబు ని తప్పుపడుతూ, అర్ధరహిత వ్యాఖ్యలు చేయడం ఏమిటి? జగన్ కు ఇంకా మేలు చేయాలని ఆలోచన ఎందుకు?

ఈయన స్నేహితుడు సోము వీర్రాజు జగన్ దగ్గర భారీస్థాయిలో ప్యాకేజ్ తీసుకున్నాడు అని ఎన్నికల ముందు సోషల్ మీడియాలో వార్తలు పెద్ద ఎత్తున చక్కర్లు కొట్టాయి. ఇప్పుడు సోము వీర్రాజు ముఖ్య అనుచరులు శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యలు దాన్ని బలపరుస్తున్నాయి. పురందేశ్వరికి చెక్ పెట్టడానికి, సోము వీర్రాజు పావులు కదిపి శ్రీనివాస్ వర్మకు కేంద్రంలో మంత్రి పదవి వచ్చే విధంగా సహాయం చేసినట్లు, బీజేపీ కేడర్ లోనే చర్చ సాగింది. అది వారి అంతర్గత వ్యవహారం అయినప్పటికీ, ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో వుండి, ఇలాంటి వ్యాఖ్యలు ఏమిటి?

టీడీపీ మేధావులు మేధో మథనం జరపాలి . బీజేపీ కేంద్ర మంత్రి ఇలాంటి దుష్ప్రచారం చేస్తూ, టీడీపీని బద్నాం చేస్తే, ప్రజల్లో ఎవరు పలుచన అవుతారు? ఏపీ అభివృద్ధి వీరికి పట్టదా? బాధ్యతారాహిత్య వ్యాఖ్యల్ని టీడీపి శ్రేణులు జీర్ణించుకోగలరా?

**- వైవీ**

**రిటైర్డ్ తహశీల్దార్, ఖమ్మం**

# జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

(మొదటిపేజీ తరువాయి..)

నివాసంలో మంగళ వారం సమావేశమయ్యారు.

సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరి చందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్‌హెచ్ ఏఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బం దులను అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు.

స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమ స్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వ హిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కల ెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించు కుందామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

### ఆ పనులు మొదలుపెట్టండి..

హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థ తో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

హైదరాబాద్–విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్ హెచ్ ఏఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు.

ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధా నించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం

చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ –కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీం ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ఎన్‌హెచ్‌ఏఐ లేవనెత్తిన అంశాలు

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా లేవనెత్తిన అంశాలు..

1.మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ (ఎన్ హెచ్ 163జీ) కారిడార్ నిర్మాణానికి భూముల అప్పగింత

2. ఆర్మూర్–జగిత్యాల– మంచిర్యాల ( ఎన్ హెచ్ 63 ) భూ సేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం

3. వరంగల్– కరీంనగర్ (ఎన్ హెచ్ 563 ) రహదారి నిర్మాణానికి చెరువు మట్టి ,ఫ్లై యాష్ సేకరణ

4. ఎన్‌హెచ్ 44తో కాళ్లకల్–గుండ్లపోచంపల్లి రహదారి ఆరు వరుసల విస్తరణకు భూ సేకరణ

5.జాతీయ రహదారుల నిర్మాణంలో విద్యుత్ సంస్థలతో తలెత్తున్న సమస్యల పరిష్కారం

6.ఖమ్మం– దేవరపల్లి, ఖమ్మం– కోదాడ రహదారుల నిర్మాణంలో పోలీస్ భద్రత ఏర్పాటు

# విద్యుత్ రంగం అప్పుల కుప్ప

(మొదటిపేజీ తరువాయి..)

కారణంగా రూ.4,700 కోట్లు నష్టం వచ్చింది. అహంకారం ఉంటే ఇలానే జరుగుతుంది. రాష్ట్రం ఎలా నష్టపోతుంది అనేది తెలిసి పోతుంది.

అహంకారం ఉన్న వ్యక్తి అధికారంలో ఉంటే ఏమవుతుందనేది ఈ లెక్కలను చూస్తే అర్థమవుతోంది. రాగద్వేషాలకు అతీతంగా ప్రజలు ఆలోచించాలి.

2004లో నా పవర్ పోయింది. కానీ పవర్ సెక్టార్‌లో తీసుకు వచ్చిన సంస్కరణలు శాశ్వతంగా ఉన్నా. ఈ సంస్కరణల కారణంగా విద్యుత్ రంగం రాష్ట్రంలో, దేశంలో నిలబడింది. రాష్ట్రంలో అన్ని శాఖల్లో తవ్వితే ఎంత లోతు ఉందో అర్థం కావడం లేదు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాళ్లలో ఉండాలి.

శ్వేతపత్రం అంటే తమకు సంబంధం లేదని అనుకోవద్దు. వాస్తవ పరిస్థితి ప్రజలకు చెప్పడం నా బాధ్యత. అందరి ఆలోచనలు తీసుకుని ముందుకు వెళ్తా.

2019–2024 మధ్యకాలంలో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. అసమర్థ నిర్ణయాల కారణంగా ప్రజలపై భారం పడింది, సోలార్ విద్యుత్ వాడుకోకుండా రూ.9 వేల కోట్లు చెల్లించారు. గత 5 సంవత్సరాల్లో మొత్తం రూ.32,166 కోట్లు ప్రజలపై అదనపు భారం పడింది. గృహ వినియోగదారులపై రూ.8,180 కోట్ల భారం పడింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 10, జులై 2024



# డిప్యూటేషన్‌పై ఆంధ్రకు ఐపీఎస్ అధికారి సుబ్బరాయుడు



**ఢిల్లీ,మహానాడు:**
తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐపిఎస్ అధికారి యల్. సుబ్బరాయుడు డిప్యూటేషన్‌పై ఆంధ్ర ప్రదేశ్‌కి వెళ్తున్నారు. మంగళవారం కేంద్ర హెూం శాఖ అనుమతించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ అండర్ సెక్రెటరీ సంజీవ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐపిఎస్ అధికారి సుబ్బరాయుడును మూడేళ్లపాటు ఇంటర్ క్యాడర్ డిప్యూటేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేస్తూ, వెంటనే తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా గతంలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వద్ద సుబ్బారాయుడు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా సమర్ధ వంతంగా విధులు నిర్వహించారు. జగన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఆయనకు అప్రాధాన్య పోస్టు ఇచ్చింది.

# నిరుద్యోగులపై రేవంత్ సర్కార్ దుర్మార్గపు అణచివేత




- **బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

**హైదరాబాద్, మహానాడు:**
"ఓయూలో తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి.

డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అభ్యర్థుల వెంటపడి మరీ పోలీసులు అరెస్ట్ చేసి ఈడ్చుకు వెళ్తున్నారు. తెలంగాణ బిడ్డలకు ఎన్నికల ముందు ఆశలు చూపి అధి కారంలోకి వచ్చిన మరుక్షణం నుండే అణచివేతకు పాల్పడు తున్న రేవంత్ సర్కార్ మీద నిరుద్యోగ యువత భగ్గు మంటు న్నారని" బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ చేయగా బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రీ-ట్వీట్‌ని షేర్ చేశారు.

# బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేసే కుట్ర

- **నేతన్నలు, చేనేతల ప్రాణాలు తీస్తున్న కాంగ్రెస్ సర్కార్**
- **కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ ఆత్మహత్యలు. ఇప్పటికే 10 మంది నేతన్నల ఆత్మహత్యలు**
- **ఆనాలోచిత నిర్ణయాలు మాని నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలిని కేటీఆర్ డిమాండ్**



**హైదరాబాద్,మహానాడు:**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతలపై కక్ష గట్టి వారి ప్రాణాలు తీస్తుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చాక నేతన్నలు, చేనేతల ఆత్మహత్యలు నివారించి వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీని ప్రారం భించామన్నారు.

7 ఏళ్ల పాటు కొనసాగిన ఈ బతుకమ్మ చీరల ఆర్డర్ల కార ణంగా రాష్ట్రంలో చేనేతలు, నేతన్నల ఆత్మహత్యలు ఆగిపోయా యని గుర్తు చేశారు. ఏటా రూ.350 కోట్ల బడ్జెట్‌తో బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి చీర లను పంపిణీ చేసేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేయాలని కుట్ర చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు.

బీఆర్ఎస్ సదుద్దేశంతో చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కారణంగా పేద మహిళలకు పండుగ పూట ప్రభుత్వ కానుకగా చీర అందేదన్నారు. అదే విధంగా చేనేత కార్మికులు, నేతన్నలు అనుబంధంగా ఎంతో మంది ఉపాధి పొందే వారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తమ ప్రభుత్వం మీద కక్షతో నేత న్నలు, చేనేతల ఉసురు తీయవద్దని ట్విట్టర్ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేసిన కారణంగా ఇప్పటికే 10 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బతుకమ్మ ఆర్డర్లు రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన ఆర్టికల్ ను ట్విట్టర్ లో కేటీఆర్ పోస్ట్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాలోచిత చర్యలు మాని వెంటనే బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# పాత్రికేయులకు ఇచ్చిన మాట తప్పం

- **మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, మహానాడు:**
పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పేది లేదని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

మంగళవారం నాడు బషీర్ బాగ్‌లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (HUJ) ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్... ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధితో ఉందన్నారు.

ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా మీడియా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధి, అంకితభావంతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి , వాటిని పరిష్కరించడంలో మీడియాది ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో హెచ్.యూ.జేటో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాత్రికేయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే న్యాయం జరుగుతుం దన్నారు. అక్రిడేషన్, హెల్త్ కార్డ్స్, ఇండ్ల స్థలాల సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్



మహమ్మద్ అస్గర్ మెమోరియల్ అవార్డ్ స్మారక పురస్కారాన్ని సీనియర్ జర్నలిస్ట్, ఐజేయు కార్యదర్శి వై నరేందర్ రెడ్డి కు ప్రధానం చేశారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ కెశ్రీనివాస్ రెడ్డి , టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన కె.విరాహత్ అలీలతో పాటు, కార్యదర్శి వి.యాదగిరి, కోశాధికారి వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని కిరణ్ కుమార్, టియుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్, అనిల్, గౌస్ మోహినుద్దీన్ తదితరులను మంత్రి పొన్నం సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ. మాజీద్ , ఐజేయు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, హెచ్.యూ.జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

- **డిప్యూటీ సీఎం, మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో మంత్రులు పర్యటనలు**
- **ఉమ్మడి పది జిల్లాల్లో వర్క్ షాప్‌లు**



**హైదరాబాద్, మహానాడు:**
ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు విధి, విధానాలు రూపొం దించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు సభ్యు లుగా కమిటీని ఖరారు చేసింది.




ఈ కమిటీ ఈనెల 10వ తేదీ నుంచి.. 23వ తేదీ వరకు పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో వరుసగా పర్యటించనుంది.

ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, ఈ పథకానికి సంబంధించి అన్ని జిల్లాల్లో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు వినాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల నుంచే రైతు భరోసా కు నిధులు చెల్లిస్తాం. అందుకే ప్రజా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది.

పాత పది జిల్లాల్లో వర్క్ షాప్ ల ద్వారా ప్రజల నుంచి సేకరిం చిన అభిప్రాయాలను మధించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అంద జేయనుంది.

# వ్యవసాయానికి ఊతమివ్వండి

- **కౌలు రైతులకు రుణాలు సులభతరం చేయండి**
- **సంపద సృష్టించే రంగాలకు బ్యాంకులు ప్రోత్సాహం ఇవ్వాలి**
- **100 శాతం డిజిటల్ లావాదేవీలు సాధించాలి. నోట్ల వాడకం పూర్తిగా తగ్గిస్తే అవినీతి పోతుంది.**
- **5 రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, బ్యాంకర్లు, నిపుణులతో సబ్ కమిటీ**
- **స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు**
- **సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో 227వ ఎస్‌ఎల్ బీసీ సమావేశం**
- **2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళిక విడుదల.**
- **రూ.3,75,000 కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ.1,65,000 కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళిక**




**అమరావతి,మహానాడు:**
రాష్ట్రంలో వ్యవసాయానికి ఊతమిచ్చేలా బ్యాంకులు పనిచేయాలని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కౌలు రైతులకు రుణాలు సులభంగా అందే పరిస్థితి రావాలి అన్నారు. దీని కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సిఎం స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ లో అన్నారు.

సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళ వారం సచివాలయంలో స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమా వేశం జరిగింది. 227వ SLBC సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళికను విడుదల చేశారు. రూ.3,75,000 కోట్లు ప్రాధాన్య రంగాలకు, రూ.1,65,000 కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళిక విడుదల చేశారు. వ్యవసాయ రంగానికి రూ.2,64,000 కోట్లు రుణాలు లక్ష్యంగా పెట్టుకున్నారు.

గతం కంటే 14 శాతం అధికంగా రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. డైరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, వ్యవసాయ యాంత్రీ కరణకు, వ్యవసాయం రంగంలో మౌళిక సదుపాయాలకు రూ.32,600 కోట్లతో రుణ ప్రణాళిక రూపొందించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతా రంగానికి రూ.3,23,000 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టు కోగా... ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,75,000 కోట్లు రుణ ప్రణాళికా లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

గతంతో పోల్చితే 16 శాతం అధికంగా రుణాల లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ రంగానికి గత సంవత్సరం రూ.2,31,000 కోట్లు రుణ లక్ష్యంగా పెట్టుకోగా అందులో 90 శాతం అనగా రూ.2,08,136 కోట్ల రుణాలు మంజూరు జరిగిందని సమావేశంలో తెలిపారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడే MSME రంగానికి 2023-24 ఏడాదిలో




రూ.69,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఈ ఏడాది ఏకంగా రూ.87,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అలాగే గృహ నిర్మాణానికి రూ.11,500 కోట్లు రుణాలు, సాంప్రదాయేతర ఇంధన సెక్టార్ కు రూ. 8,000 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు.

## 5 ప్రధాన అంశాలపై ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ

గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని... మళ్లీ గాడిన పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని..వాటిని నెరవేర్చేందుకు తీసుకుంటున్న చర్యలకు బ్యాంకులు చేయూ తనివ్వాలని చంద్రబాబు అన్నారు. వ్యవసాయ రంగంలో సాగు ఖర్చులను తగ్గించాల్సిన అవసరం ఉందని...దీనిపై ప్రభుత్వం, బ్యాంకులు కలిసి పని చేయాలని సీఎం అన్నారు.

ముఖ్యంగా కౌలు రైతులకు రుణాల విషయంలో ఉన్న ఆంక్షలను తొలగించి వారు సులభంగా రుణాలు పొందే పరిస్థితి కల్పించాలని చంద్రబాబు అన్నారు. పలు కీలక అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం, బ్యాంకులు కలిసి పని చేయాలన్నారు. దీని కోసం మంత్రులు, బ్యాంకర్లు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 5 అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి, అమలు చేసేందుకు ఈ కమిటీ పనిచేస్తుందని సీఎం పేర్కొన్నారు.

సంపద సృష్టించే రంగాలకు బ్యాంకులు ప్రోత్సాహం ఇచ్చే అంశంపై బ్యాంకులు ఫోకస్ పెట్టాలని అన్నారు. డిజిటల్ లావాదేవీల్లో ఏపి ప్రభుత్వం మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఉందని....రానున్న రోజుల్లో నెంబర్ 1గా నిలిచే ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. డిజిటల్ చెల్లింపులను బ్యాంకులు కూడా ప్రోత్సహించాలని చెప్పారు. దీని వల్ల అవినీతి తగ్గుతుందని... ప్రొడక్టవిటీ పెరుగుతుందని చంద్రబాబు తెలిపారు.

పేదరికం నిర్మూలన విషయంలో ప్రభుత్వం కొత్తగా పి 4 విధానం తీసుకువస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల విషయంపైన సబ్ కమిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. యువత స్కిల్ పెంచడంపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని...స్కిల్ డెవలప్ మెంట్‌కు తీసుకోవాల్సిన చర్యలపై సబ్ కమిటీ స్టడీ చేయాలని సిఎం సూచించారు.

ఇకపోతే సంపద సృష్టించే, జిఎస్ డిపి పెంచే రంగాలకు బ్యాంకుల ప్రోత్సాహం అవసరమన్న దానిపైనా ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయంలో సబ్ సమిటీ చర్చిస్తుందని ముఖ్య మంత్రి అన్నారు. ఈ అంశాల్లో సత్వర నిర్ణయాలు, మెరుగైన ఫలితాలు సాధించే విధంగా మంత్రులు, బ్యాంకర్లు, ఆయా రంగాల నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు.

సమావేశంలో వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... హార్టికల్చర్, ఆక్వా కల్చర్ కు బ్యాంకులు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో హార్టికల్చర్ పూర్తిగా నాశనం అయ్యిందని, తిరిగి నిలబెడితే రైతులకు మేలు జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమ వృద్ధి చెందేలా ఆవులు, గేదెలు కొనుగోలుకు బ్యాంకులు ఆంక్షలు లేకుండా రుణాలు ఇవ్వాలని సూచించారు. కౌలు రైతులకు రుణం అందడం చాలా కష్టంగా మారి పోయిందని తెలిపారు.

ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ....93 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని, కొత్త ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అనేక ఆశలను తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అయితే వీటికి బ్యాంకు సహకారం అవసరమన్నారు. బ్యాంకులు రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ట్రస్టెడ్ పార్ట్‌నర్స్ కావాలన్నదే చంద్రబాబు అభిప్రాయమని తెలిపారు.

డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కరువు ప్రాంతంలో సిరులు పండిం చిన చంద్రబాబు ఆలోచనలకు బ్యాంకులు బాసటగా నిలవాలని సూచించారు. అంతా డబుల్ డిజిట్ గ్రోత్ గురించి మాట్లాడు తుంటే... సీఎం చంద్రబాబు ఎకానమీని డబుల్ చేయాలనే ఆలోచనలతో పని చేస్తున్నారని అన్నారు.

సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ రుద్ర, ఎస్.ఎల్.బీసీ కన్వీనర్ సీ.వి.ఎన్ భాస్కర్ రావు, ఇతర బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 10, జులై 2024




## ఉచిత ఇసుక పాలసీతో
# ఊపందుకోనున్న నిర్మాణరంగం

- నెరవేరనున్న పేదల సొంతింటి కల
- రాష్ట్ర ప్రగతికి బాటలు వేయనున్న ప్రభుత్వ నిర్ణయం
- గతంలో జగన్ ప్రభుత్వం ఇసుక మాఫియాతో కోట్లు కొల్లగొట్టింది
- మీడియాతో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం,మహానాడు:
తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్రంలో నిర్మాణరంగం ఊపందుకుంటుందని ఇది రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మంగళవారం లాలా చెరువు ఇసుక స్టాకు పాయింట్ వద్ద ఉచిత ఇసుక ప్రారంభోత్సవ కార్యక్రమం అనం తరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, కలెక్టర్ ప్రశాంతితో కలిసి మీడియాతో మాట్లాడారు. పరిశీలించారు.

ఉచిత ఇసుక అందుబాటులోకి రావడంతో పేదల సొంతింటి కలనెరవేరుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెలరోజులలోపే అమలులోకి తెచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక పాలసీ పక్కాగా అమలు చేస్తూ జీవో నెంబర్ 43 అమలు చేయడంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు.

నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నది తెలుగుదేశం విధానమని, పారదర్శకత, ముందుచూపుతో ఈ పాలసీ రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఈ నిర్ణయంతో సామాన్యులకు భారీ ఊరట లభించిందని దీంతో తమ ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు అభినందిస్తున్నారని పేర్కొన్నారు.

ఎందుకంటే గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియా నడిపి కోట్లు కొల్లగొట్టిందని, వైసీపీ నేతలే ఇసుకాసుర అవతారం ఎత్తి రూ.50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం ఇసుక కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని దీంతో నిర్మాణరంగం కుదేలైందని మండిపడ్డారు. జగన్ పాలనలో పేదలు ఇల్లు కట్టుకోడానికి రూ.5 లక్షలు ఖర్చు చేస్తే అందులో ఇసుక కొనడానికే రూ.3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఉండేదని గుర్తు చేశారు.

గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేసిందని ధ్వజమెత్తారు. జగన్ బినామీ సంస్థ జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ. 800 కోట్లు మినహాయించి ప్రజాధనాన్ని ధారాదత్తం చేశారని విమర్శించారు. గత ఐదేళ్ళలో వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో సుమారు పది లక్షలకు పైగా ఇళ్ళు కట్టొచ్చంటే వారు ఏ స్థాయిలో అవినీతి చేశారో అర్థం చేసుకోవచ్చని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

ఇలాంటి అక్రమ తవ్వకాలకు, అవినీతికి తావులేకుండా, రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి సారథ్యంలోని తమ ప్రభుత్వం ఈ పాలసీ రూపొందించిందని, దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలకు అనుగుణంగా పర్యవరణ పరిరక్షణకు నష్టం కలగకుండా ఉచిత ఇసుకను అందిస్తామని స్పష్టం చేశారు.

జిల్లా స్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధీఇకారులు ఎక్కడికక్కడ పర్యవేక్షిస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్జీవో సంఘాలకు, ఉద్యోగులకు ప్రభుత్వం అండ

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఎన్జీవో నాయకులతో ఆత్మీయ సమావేశం

విజయవాడ,మహానాడు:
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటారు. ఎన్జీవో సంఘాలకు, ఉద్యోగులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. అలాగే ఎన్డీయే కూటమి గెలుపుకి మద్దతుగా నిలిచిన ఎన్జీవో సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఎన్జీవో సంఘ నాయకులు, జెఏసి నాయకులు ఎంపి కేశినేని శివనాథ్ పూల మొక్క అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులతో పాటు కేసులు కూడా ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. జీతాలు కూడా సకాలంలో రాని పరిస్థితులు జగన్ పరిపాలనలో ఉద్యోగులు చూశారన్నారు.

ప్రజలు, ఉద్యోగులు పెట్టుకున్న నమ్మకానికి, ఆశలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘ నాయకులకి సీఎం చంద్రబాబు ఎప్పుడు అందుబాటులో వుంటారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులు అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

నిడమానూరు ఫ్లైఓవర్ మరియు విజయవాడ ఈస్టర్న్ బైపాస్ కు సంబంధించి న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చేసిన కృషిని ఎన్జీవో సంఘాల నాయకుల వివరించారు. అనంతరం ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లా సంఘం అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ కేశినేని శివనాథ్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికవ్వటం ముదావహమన్నారు. ఆయన పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారని, ముఖ్యంగా తిరువూరు ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తు



లకు ఆయన చేసిన సేవలు మరువలేమని తెలిపారు.,పార్లమెంటు సభ్యుడిగా అందరు మన్నలను పొందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కార్యాకలాపాలను ముందుకు తీసుకెళ్లే విషయంలో ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘ జిల్లా కార్యదర్శి డి సత్య నారాయణ రెడ్డి, మాజీ కార్యదర్శి ఎండి ఇక్బాల్, జిల్లా నాయకులు సతీష్ కుమార్, శివలీల, రాజబాబు, నగర శాఖ అధ్యక్షుడు సీహెచ్ వి ప్రసాద్, కార్యదర్శి నజరుద్దీన్, విజయశ్రీ, ప్రభుత్వ రంగ సంస్థల ఫెడరేషన్ చైర్మన్ ఏ సాంబశివరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సాయిరాం, శ్రీనివాస్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి సీఎన్జీ మోటార్ సైకిల్

- బజాజ్ ఫ్రీడమ్ 125
- బైక్ పెట్రోల్‌తో కూడా నడుస్తుంది

న్యూఢిల్లీ, మహానాడు:
ప్రపంచంలోనే మొట్ట మొదటి కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ మోటార్ సైకిల్‌ను బజాజ్ లాంఛ్ చేసింది. ఫ్రీడమ్ 125 పేరుతో ఈరోజు మార్కెట్లో విడుదల చేసింది. ఇప్పటివరకు మార్కెట్లో సీఎన్జీ కార్లు మాత్రమే ఉన్నాయి. కానీ సీఎన్జీ బైక్‌ను విడుదల చేసిన తొలి కంపెనీగా బజాజ్ అరుదైన ఘనత సాధించింది. ప్రపంచంలో మరే ఇతర కంపెనీ సీఎన్జీ బైక్‌ను ఇంకా రూపొందించలేదు. ఈ బైక్ పెట్రోల్‌తో కూడా నడుస్తుంది. బటన్ ద్వారా ఏది కావాలో సెలక్ట్ చేసుకోవచ్చు.




## ఉచిత ఇసుక పాలసీతో
# రాష్ట్ర ప్రగతికి బాట

- ఊపందుకోనున్న నిర్మాణరంగం
- భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు
- సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంటుంది
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత ఇసుక పాలసీని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది
- సామాన్యుల ఇంటికలను నెరవేర్చింది
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం,మహానాడు:
ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఇసుక పాలసీ విధానంతో రాష్ట్రంలో ప్రగతి బాట పట్టనుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నూతన ఇసుక పాలసీ విధానానికి స్వాగతం పలుకుతూ ముందుగా ఏడు రోడ్ల కూడలిలో దివంగత మహానేత ఎన్.టి.రామారావు, దివంగత మాజీ కేంద్రమంత్రి ఎర్రం నాయుడు విగ్రహాలకు పూల మాలవేసి నివాళులర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలతో ఇసుక కొరత నెలకొని నిర్మాణ రంగం కుదేలైందన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక రోడ్డున పడ్డారని, పనుల్లేక వేలాది మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం రావడంతో నిబంధనలు మార్చి ప్రజలందరికీ ఇసుక లభించేలా చర్యలు చేపట్టిందన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీంతో అందరికీ ఉపాధి కలగనుందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డ నెల రోజుల్లోనే ఉచిత ఇసుక పాలసీ విధానం అమలులోకి తెచ్చి కార్మికులకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. గతంలో జగనన్న కాలనీ పేరిట లక్షలాది మెట్రిక్ టన్నుల ఇసుక దోపిడీకి వైసిపి ప్రభుత్వం పాల్పడిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్ నిబంధనలకు తూట్లు పొడిచిందని అన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుకను పేదలకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయించిన ధరలను నిల్వల కేంద్రాల వద్ద ప్రదర్శించనున్నారని తెలిపారు.

ఒక వినియోగదారుడికి రోజుకు గరిష్ఠంగా 20 మెట్రిక్ టన్నుల వరకు అనుమతి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో ఉన్న వాగులు, వంకల్లో లభ్యమయ్యే ఇసుకను స్థానిక అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం ఏడు రోడ్ల జంక్షన్ నుంచి పాత బస్టాండ్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా డప్పుల సందలతో టిడిపి నాయకులంతా ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన రూరల్, గార మండల నాయకులు, కార్యకర్తలు, శ్రీకాకుళం నగర డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
- ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరించాలి
- యల్లాయపాలెం సచివాలయం పరిశీలన, ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే



# ప్రజలతో మమేకమై పనిచేయాలి

కోవూరు,మహానాడు:
గ్రామీణ ప్రజావసరాలు తీర్చడంలో సచివాలయాలు కీలక పాత్ర పోషించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.
కోవూరు ఎమ్మెల్యేగా తన విజయంలో కీలక పాత్ర వహించిన కొడవలూరు మండలం యల్లాయపాలెం గ్రామ స్థలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

మంగళవారం యల్లాయపాలెం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన ఆమె.. అనంతరం సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న తీరును పర్యవేక్షించారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, పారిశుధ్యం, వ్యవసాయం, సాంఘీక సంక్షేమ తదితర విభాగాలకు చెందిన సచివాలయ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు.

అనంతరం యల్లాయపాలెం నాయకులు మరియు గ్రామ స్థులతో సమావేశమయ్యారు. పెన్షన్లు, ఇళ్ళ పట్టాలు, స్థానికంగా రోడ్లు, డ్రైన్లు తదితర స్థానిక సమస్యలకు సంబంధించి విజ్ఞప్తులు స్వీకరించారు. తాగునీటి సమస్యకు సంబంధించి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు.


అనంతరం యల్లాయపాలెం హైస్కూల్‌ను సందర్శించి ఉపాధ్యాయులతో విద్యా సంబంధ విషయాలపై చర్చించారు. విద్యార్థినీవిద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

కార్యక్రమంలో కొడవలూరు ఎంపిడిఓ ప్రద్యుమ్నరావు, టిడిపి మండల అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, బెజవాడ వంశీ ధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక నేతలు వెంకట్రామి రెడ్డి, వంశి, భూలోక విజయ, బుడుగు శ్రీని వాసులు, జనసేన శూలం బాబు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్‌తో ఈకేవైసీ లింక్ ఎలాంటి చివరి తేదీ లేదు

- కేంద్రం కీలక ప్రకటన

ఢిల్లీ,మహానాడు:
గ్యాస్ వినియోగాదారులు ఈకేవైసీ రిజిస్ట్రర్ చేసుకోవాలని, లేదంటే సబ్సిడీ కట్ అవుతుందంటూ గత కొద్ది నెలలుగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటన బాగా వైరల్ అవడంతో ప్రజలు భయంతో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కేంద్రాల వద్దకు బారులు తీరారు. మరోవైపు గ్యాస్ కంపెనీలు సైతం ఈ ప్రక్రియను ప్రారంభించడం.. గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీ రిజిస్టర్ చేసుకోవాలని స్పష్టం చేయడంతో, ప్రజలు ఆందోళనకు గురయ్యారు.



ఈ క్రమంలోనే.. జనాలు గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. అయితే, ఈ అంశంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చింది. ఈకేవైసీ లింకింగ్‌కు ఎలాంటి తుది గడువు విధించ లేదని తేల్చి చెప్పారు.

కొన్ని గ్యాస్ కంపెనీలు తమ వినియోగదారులను ఈకేవైసీని పూర్తి చేయాలని.. ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని చెబుతున్నాయి. దీంతో వినియోగదారులను గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కేరళ శాసనసభ ప్రతిపక్ష నేత వీడీ సతీషన్ స్పందించారు. ఇదే అంశంపై కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి.. ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చారు. ఈకేవైసీ రిజిస్టర్‌కు ఎలాంటి చివరి తేదీ పెట్టలేదని తేల్చి చెప్పారు.

అయితే, అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకు.. బోగస్ కస్టమర్లను గుర్తించేందుకే.. ఈకేవైసీ ఆధార్ లింకింగ్ ప్రక్రియను చేపడుతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. 8 నెలల క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అయితే, వినియోగదారులు ఏజెన్సీల వద్దకే వెళ్లాల్సిన పని లేదని.. ఎల్పీజీ డెలివరీ సిబ్బంది గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలోనే కస్టమర్ల వివరాలను వేరిఫై చేస్తారని చెప్పారు.

వారి మొబైల్ ఫోన్లలోనే వినియోగదారుల ఆధార్ కార్డుతో గ్యాస్ బుక్ లింక్ చేస్తారని కేంద్ర మంత్రి తెలిపారు. ఒకవేళ కస్టమర్లకు అవకాశం ఉంటే.. తమ దగ్గర్లోని గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి కూడా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయొచ్చని తెలిపారు కేంద్ర మంత్రి. వినియోగదారులు తమ మొబైల్‌లో గ్యాస్ కంపెనీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని సొంతంగా కేవైసీని పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.

# నిరుద్యోగులకు మా సంపూర్ణ మద్దతు

- ఈటల రాజేందర్

హైదరాబాద్,మహానాడు:
కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రావు వచ్చినా బ్రోకర్లకే పట్టం కడుతూ ఉద్యోగాలు అమ్ముకుంటారు అని చెప్పిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వం రాగానే రెండు లక్షల ఉద్యోగాల క్యాలెండర్ ప్రకటిస్తా అని చెప్పారు కానీ ఏం చేయలేదు. నిరుద్యోగుల్లో అలజడి నెలకొని ఉన్నది. చదువుకున్న వారంతా భగ్గుమంటున్నారు.

యువత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించింది. అవిశ్వాసం ప్రకటించింది. ఒక ఉద్యోగానికి ఇంకో ఉద్యోగ పరీక్షకు మధ్య గ్యాప్ ఇవ్వండి అని అడుగుతుంటే వారిని తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో పెడుతున్నారు. మేము చచ్చిపోతున్న ఈ ప్రభుత్వం పట్టించుకో వడం లేదు.. మీరైనా మా రెస్క్యూకి రండి అని వందల మంది ఫోన్లు చేస్తున్నారు. ఆరు నెలల్లోనే భ్రమలు తొలగిపోయి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు నిద్రపోమని నిరుద్యోగులు శపథం చేస్తున్నారు. నిరుద్యోగులు చేస్తున్న పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని ఈటల రాజేందర్ ప్రకటించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 10, జూలై 2024
















## నూతన ఒరవడి సృష్టిస్తున్న

# నారా లోకేష్ "ప్రజాదర్బార్"

- సమస్యలను విన్నవించేందుకు 14వరోజు భారీగా తరలివచ్చిన ప్రజలు
- నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ.. అంటూ మంత్రి ఆత్మీయ పలకరింపు
- విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి

**అమరావతి:**
ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" నూతన ఒరవడితో ముందుకు సాగుతోంది. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన ప్రజలను నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ, నమస్కారం చెల్లీ అంటూ ఆత్మీయంగా పలకరిస్తున్న యువనేత.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పు కునేందుకు వచ్చిన వారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బం దులకు గురిచేశారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. 14వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

### ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కొంతమంది ఆయాలు, పారిశుద్ధ్య కార్మికులను గత ప్రభుత్వం అర్థాంతరంగా తొలగించిందని, ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన ఏపీజీసీఏఎస్ యూనియన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 9 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, పాఠశాలల విలీనం వల్ల పని ఒత్తిడి పెరిగిందని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. కనీసం వేతనం అమలుచేయడంతో పాటు అకారణంగా విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆయాలు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను విన్న మంత్రి లోకేష్... పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

### తాగునీటి సమస్యను పరిష్కరించాలి

పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజక వర్గం మెల్లంపూడికి చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని మంగళగిరి హుడా కాలనీకి చెందిన షేక్ మౌలాలి కోరారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న తాడేపల్లి కిస్నా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీతం బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేసీ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతి నిధులు విజ్ఞప్తి చేశారు. తమ ప్రాంతంలో తాగునీటి సరఫరాతో పాటు వీధి లైట్లు ఏర్పాటుచేయాలని ఆత్మకూరులోని సీతారామ అపార్ట్ మెంట్ వాసులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, తక్షణమే వైస్ ఛాన్సలర్‌ను నియమించాలని విశాఖకు చెందిన ఏపీ బీసీ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తిరుపతి జిల్లా నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పని చేస్తున్న తనను గత ప్రభుత్వం అకారణంగా తొలగించిందని, తిరిగి ఉద్యోగం కల్పించాలని ఎన్. మహేశ్వరి కోరారు. శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాప కుడిగా పనిచేస్తున్న తనకు మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డీసీ ఉన్నూరు సాహెబ్ కోరారు. గుంతకల్లు నియోజకవర్గం కసాపురం గ్రామంలో నిరుప యోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌కు మరమ్మతులు చేయించి 8 గ్రామాల ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలని వై.జీవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న దివ్యాంగ ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని విజయ వాడకు చెందిన ఏపీజీఎస్ డబ్ల్యూఎస్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వ డంతో పాటు ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న వారికి పరీక్ష నిర్వహించాలని, అర్హత పత్రాలు మంజూరు చేయాలని, ఆర్ఎంపీ బోర్డు ఏర్పాటుచేయాలని నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.















జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

6

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 10, జూలై 2024

# కళ్యాణ కారకం రామ తారక మంత్రం

- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి
- అల్లూరు గ్రామంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**నందికొట్కూరు,మహానాడు:**

ఈ దేశంలో పుట్టిన ఎందరో మహనీయులు రామనామాన్ని పట్టుకుని తరించారని అటువంటి తారక మంత్రం నాడు నేడు ఎల్లవేళలా జీవులకు భవబంధాల నుండి విముక్తిని ప్రసాదిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం, అల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసిన సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. భగవద్గీత ప్రచారకులు వి.నాగేశ్వర రెడ్డి భక్తి తత్వాన్ని గురించి చక్కగా వివరించారు.

ఈ కార్యక్రమంలో కె.సి.నాగలక్ష్మయ్య, అర్చకులు డి.చంద్రశేఖర్, జి.జయరామి రెడ్డి, యం. రత్నాకర్ రెడ్డి, జి.లక్ష్మీదేవమ్మ, వి.లక్ష్మన్న, కె.పి.నాగలక్ష్మయ్య, జి.విష్ణునాయుడు, జి.చిన్నపుల్లన్న, జి. వెంకటేశ్వర్లు, బి.వెంకటరమణ, జి.మద్దిలేటి, యం.లక్ష్మీరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముజ్రా పార్టీలపై పోలీసుల దాడులు

- ఫామ్ హౌస్‌లో రెచ్చిపోయిన ఢిల్లీ అమ్మాయిలు



**రంగారెడ్డి,మహానాడు:**

మొయినాబాద్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో ముజ్రా పార్టీని ఎస్ఓటీ పోలీసులు భగ్నం చేశారు. 12మంది యువకులతోపాటు నలుగురు అమ్మాయిలను అరెస్ట్ చేశారు. ముజ్రా పార్టీ కోసం నలుగురు అమ్మాయిలను ఢిల్లీ నుంచి తీసుకువచ్చిన విచారణలో నిందితులు వెల్లడించారు.

వారంతా ఫామ్ హౌస్‌లో అసభ్యకర రీతిలో ఉండగా పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. పార్టీ పేరుతో అశ్లీలంగా అర్ధనగ్న నృత్యాలు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు చేసి నిందితులను అరెస్టు చేశారు. అనంతరం వారిని మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు.

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల నిర్మూలన, రేవ్ పార్టీలు, వ్యభిచారంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎన్ని చర్యలు చేపట్టినా తప్పుడు పనులు చేసే వారు మాత్రం ఆగడం లేదు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పాఠశాలలు, కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్, ఈ-సిగరెట్స్, గంజాయి వంటివి సరఫరా చేస్తున్న వారిని గుర్తించేందుకు టీ న్యాబ్ సైతం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఇక హైదరాబాద్ నగరంలోని పబ్బుల్లోనూ ఇటీవల డ్రగ్స్ తీసుకుని యువత పట్టుపడుతున్నారు. ఇందులో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ పెద్దఎత్తున ఉంటున్నారు. ప్రభుత్వం మరింత దృష్టిపెట్టి గంజాయి, డ్రగ్స్, రేవ్, ముజ్రా పార్టీలపై ఉక్కుపాదం మోపాలని పలవురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ

- త్వరలో నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ సమీక్షకు వచ్చే అవకాశం
- గ్రామాల వారి నివేదికలు సిద్ధం చేయండి
- మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,మహానాడు:**

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుంగల సుమతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర నిధులు సాధించి గ్రామాల్లో త్రాగునీరు, రహదారుల సమస్యలు ప్రణాళికతో పరిష్కారం చేసేందుకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో జల జీవన్ మిషన్ పనులు అస్థవ్యస్తంగా జరిగాయని ఫలితంగా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తగ్గకపోగా పెరిగాయన్నారు. ప్రతి గ్రామ పరిధిలోని సమస్యలు నివేదిక రూపంలో అందిస్తే పవన్ కళ్యాణ్ సహకారంతో నిధులు సాధిస్తామన్నారు.

త్వరలో అవనిగడ్డ నియోజకవర్గానికి పవన్ కళ్యాణ్ సమీక్షకు వచ్చే అవకాశం ఉందని, అధికారులు, సర్పంచులు అందుకు అనుగుణంగా నివేదికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టితత్వం సమన్వయంతో పని చేసి ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులతో డ్రైనేజీల సమస్య, తాగునీటి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు.

ముందుగా అవనిగడ్డ నియోజకవర్గం నుంచి నాలుగోసారి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాదును ఎంపీపీ తుంగల సుమతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ మరియాదేవి, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీలు దిడ్ల కిరణ్, పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## వినతులు స్వీకరించిన మంత్రి

# డా.డోలా బాల వీరాంజనేయ స్వామి




**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మంగళవారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంత్రిని కలిశారు.

చాలా ఏళ్ల నుంచి వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నామని తమను ఆప్కోస్‌లో చేర్చాలని మంత్రికి విన్నవించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీతో ఫోన్‌లో మాట్లాడారు. పలువురు బీసీ సంఘం ప్రతినిధులు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఏపీ స్టడీసర్కిల్ సెంటర్లలో ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇప్పించాలని మంత్రిని కోరారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని మంత్రిని కోరారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

# క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం, ఇంటి స్థలం

- ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:**

అంతర్జాతీయ క్రికెట్ లో భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చిన అల్ రౌండ్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌ను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అభినందించారు. టీ-20 వరల్డ్ కప్‌ను గెలుచుకున్న అనంతరం హైదరాబాద్కు చేరుకున్న సిరాజ్ మంగళవారం ఉదయం ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సిరాజ్ను ఘనంగా సన్మానించారు. మహ్మద్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడుగా పేరు సంపాదించుకున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉద్యోగం, ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో లేదా చుట్టుపక్కల ప్రాంతాల్లో అందుకు అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలసిందిగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# మేం అలగడమేంటి?

- అబ్బే.. అలగ లేదు
- అమ్మ వారి భక్తులం.. ఎందుకు అలుగుతాము?
- మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,మహానాడు:**

భాగ్య నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో ప్రోటోకాల్ రగడ నెలకొనడంతో నానా రచ్చ జరిగినట్లు వార్తలు గుప్పుమన్న సంగతి తెలిసిందే. అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి వెళ్లినప్పుడు ఆలయ అధికారులు ప్రోటోకాల్ పాటించ లేదని పొన్నం ప్రభాకర్ దంపతులు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి లు అలక బూనారు.

అంతేకాదు ఆలయం బయట అరుగు మీదే కూర్చుండి పోయారు. ఈ క్రమంలో అధికారులపై అసహనం, కోపంతో మంత్రి ఊగిపోయారనే టాక్ కూడా నడిచింది. అయితే అసలేం జరిగిందనే దానిపై మంత్రి, మేయర్ ఇద్దరూ ఫుల్ క్లారిటీ ఇచ్చుకున్నారు.

తాను అలిగినట్లు వస్తున్న వార్తలను పొన్నం ప్రభాకర్ ఖండించారు.. 'నేను అలగలేదు. మహిళలు వెళ్లే సమయంలో తోపులాట జరిగింది. మేయర్ విజయలక్ష్మి కూడా తోపులాటలో ఇబ్బంది పడ్డారు. తోపులాట నిలువరించేందుకు కొద్దిసేపు ఆగి అధికారులతో మాట్లాడాం. తోపులాట జరుగుతుంటే ఏం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించాం. అమ్మ వారి భక్తులం ఎందుకు అలుగుతాము?. మహిళా రిపోర్టర్‌కు ఎదురైన చేదు అనుభవానికి క్షమాపణ చెబుతున్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం' అని పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు..

ఇదే ఘటనపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా స్పందించారు.. 'మా ప్రభుత్వంలో మాపై మేము ఎందుకు అలుగుతాము..? తోపులాట వల్ల మహిళలు ఇబ్బంది పడుతున్నామని బయటే ఆగాం. అధికారులతో మాట్లాడి క్రౌడ్ మేనేజ్ చేయించాం. అమ్మ వారి ముందు అలగడం ఉండదు' అని విజయలక్ష్మి ఘటనపై వివరించారు.

## డ్రగ్స్ నియంత్రణకు కమిటీ వేస్తే

# కాకాణికి అంత ఉలుకెందుకో?

- సీఎంల సమావేశాన్ని అభినందించాల్సిదిపోయి.. అవాకులు... చెవాకులు పేలుతారా?
- కేసుల భయంతో చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకున్న కాకాణి కూడా ఆయన గురించి మాట్లాడటమా?
- నెల్లూరు టీడీపీ కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు,మహానాడు:**

చాలాకాలం తర్వాత ఇద్దరు సీఎంలు సమావేశమై రెండు రాష్ట్రాల ప్రయోజనాల గురించి చర్చిస్తే కాకాణి గోవర్ధన్ రెడ్డి పిచ్చిపిచ్చిగా మాట్లాడాడు. ఇద్దరు సీఎంలు, ఇరు రాష్ట్రాల మంత్రులు, అధికారులతో కలిసి చర్చించిన సమావేశంపై అంత ఏడుపెందుకో?

తిరుమల దేవస్థానంలో వాటా కోరారు, ఓడరేవుల్లో భాగం అడిగారు, సముద్ర తీరంలో వాటా కావాలన్నారు..అని నోటికొచ్చినట్టు మాట్లాడారు. ఆ సమావేశంలో కాకాణి పిల్లిలా టేబుల్ కింద కూర్చుని విన్నాడా? గత ఐదేళ్లలో ఒక సీఎం ప్యాలెస్‌కు, మరో సీఎం ఫామ్ హౌస్‌కి పరిమితం అయ్యారు. ఒకరి రాష్ట్రంలో మరొకరు ఆస్తులు దోచుకునే లోపాయకారి ఒప్పందాలకు పరిమితమయ్యారు.

సీనియర్ నాయకుడైన చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి నెల గడవక ముందే రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తున్నారు.ఒక అడుగు తగ్గి తెలంగాణ సీఎంతో సమావేశానికి వెళ్లారు. ఈ సమావేశాన్ని అభినందించాల్సింది పోయి అవాకులు..చెవాకులు పేలుతారా? అయినా ప్యాలెస్ లో కూర్చునుండేవారికి ప్రజల కష్టాలు ఏం తెలుస్తాయిలే.

అదే జగన్మోహన్ రెడ్డి జనంలోకి రావాలంటే రోడ్ల పక్కన చెట్లు నరకాలి..హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుంటే కింద దుకాణాలు మూసేయాలి.జగన్మోహన్ రెడ్డి కాలు బయటపెడుతున్నారంటేనే కర్ఫ్యూ వాతావరణంతో నియంతలా ఎమర్జెన్సీ రోజులను మరిపించారు.30 ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరుక్కుని కేంద్రం నుంచి రాష్ట్రానికి రావల్సిన వాటా నిధులను తెచ్చుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు.

వ్యవసాయ శాఖ పరిధిలో కేంద్రం నుంచి రావల్సిన 60 శాతం నిధులను తెచ్చుకోలేక అనేక కీలక పథకాలను మూలన పెట్టిన మీరు రాష్ట్రాలు, వాటాలు గురించి మాట్లాడుతారా? రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా అట్టర్ ఫ్లాప్ అయి సర్వేపల్లిలో కూర్చుకుని ఇసుక, మట్టి, గ్రావెల్, తెల్లరాయి, టోలు గేట్ దందాలతో బతికాడు.

కల్తీ మద్యం కేసుల్లో నుంచి బయటపడేయాలని చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకుని ప్రాధేయపడిన కాకాణి కూడా ఈ రోజు ఆయన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయంటూ నకిలీ పత్రాలు సృష్టించాడు. ఈ రోజుకీ సుప్రీం కోర్టు ఇచ్చిన కండీషన్ బెయిల్ పై బతుకుతున్నాడు.

జగన్మోహన్ రెడ్డి 30 కేసులు, కాకాణి గోవర్ధన్ రెడ్డి 7 కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ఏ కేసులోనూ తప్పించుకోలేరు. ఓ వైపు చేసేదంతా దోపిడీ...మరోవైపు చెప్పేవన్నీ అబద్ధాలు, కూసేవన్నీ బొల్లికూతలు. చంద్రబాబు నాయుడు గురించి నోటికొచ్చినట్టు మాట్లాడటం ఇక నైనా మానుకోండి. ఆయనేమైనా ప్యాలెస్‌కు పరిమితమయ్యే పిల్లి అనుకుంటున్నారా?

అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినా లెక్కచేయకుండా ప్రజల కోసం పోరాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచే సాక్షిలో పిచ్చి కూతలు రాస్తున్నారు. ఆ సాక్షి పత్రికను ప్రజలెవరూ చదవకపోవడంతో వలంటీర్ల పేరుతో ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బు కట్టి సర్క్యులేషన్ పెంచుకునే ప్రయత్నం చేశారు. రామోజీరావుతో పాటు శైలజా కిరణ్ ను అక్రమంగా జైలుకు పంపాలని ఐదేళ్లూ జగన్మోహన్ రెడ్డి చేయని ప్రయత్నాలు లేవు.

ఓ వైపు పత్రికా రంగం, మరో వైపు సినీరంగం, ఒక ఫిల్మ్ సిటీ, ఒక మార్గదర్శి.. ఇలా రోల్ మోడల్‌గా నిలిచిన రామోజీరావును జైలుకు పంపాలని ప్రయత్నం చేసిన మీరు కూడా పత్రికల గురించి మాట్లాడుతారా? తిరుమలలో వాటా అడిగారంట..ఈ మాట అనడానికి సిగ్గుందా? కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల ఏడు కొండలు కాదు..మూడు కొండలు అని మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో కోట్లకు కోట్లు దోచుకుని తిరుమల క్షేత్రంలో వ్యవస్థలను భ్రష్టుపట్టించారు.

ప్రపంచలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని అవినీతి కేంద్రంగా మార్చిన మీరు తిరుమల గురించి మాట్లాడటమా? ఏడో తరగతి పిల్లల బ్యాగుల్లోనూ గంజాయి, డ్రగ్స్ దొరికే పరిస్థితికి రాష్ట్రాన్ని వైసీపీ తీసుకొచ్చింది.ఈ డ్రగ్స్ నియంత్రణకు ఇరు రాష్ట్రాలు ఇద్దరు డీజీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడాన్ని మీరు తప్పుపడతారా?డ్రగ్స్ పై విచారణ జరిగితే బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీ గుట్టు బయటపడిపోతోందని కాకాణి వణికిపోతున్నాడు.

2023లో ఆయనకు జారీ చేసిన ఎమ్మెల్యే స్టిక్కర్ రేవ్ పార్టీ వద్ద దొరకడంతో ఆయనలో భయం ఎక్కువైంది.వైసీపీ ఐదేళ్ల పాలనలో సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన అక్రమాలు, దోపిడీ, అవినీతి దేనినీ వదిలిపెట్టం. సర్వేపల్లి నియోజకవర్గంలో వందల మంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించాడు, వందల మందిని జైళ్లకు పంపించాడు.

చేసిన ప్రతి తప్పుకు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫలితం అనుభవించాల్సిందే. కాకాణి చేసిన పాపాలకు ఇప్పటికే ఎందరో సస్పెండ్ అయ్యారు. ఇంకెంతమంది అధికారులు సస్పెండ్ అవుతారో, ఎంత మంది జైళ్లకు వెళుతారో చూద్దాం. నారా చంద్రబాబు నాయుడుపై నోరు పారేసుకుంటే ఫలితం అనుభవించక తప్పదు.?

అసెంబ్లీలో 164 మంది ఎమ్మెల్యేలను చూసి జగన్మోహన్ రెడ్డికి ప్యాంట్లు తడిచిపోతున్నాయి. రాజీ నామా చేసి ఎంపీగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నాడని ప్రచారం జరుగుతోంది.

నెల్లూరులో పిన్నెల్లిని పరామర్శించేందుకు వచ్చినప్పుడు చెట్లు నరికించలేదని, షాపులు మూయించలేదని బాధ పడుతున్నారా? రేపు పిన్నెల్లికి తోడుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పోయినప్పుడు జగన్మోహన్ రెడ్డి పరామర్శకు వస్తే చెట్లు నరికిస్తాం, షాపులు మూయిస్తాం, బ్యారికేడింగ్ చేయిస్తాం.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 10, జులై 2024

# వైసీపీ పార్టీకి చెంపదెబ్బ

◆ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, మహానాడు:



ఉచితంగా ఇసుక ఇస్తామన్న వాగ్దానాన్ని చంద్రబాబు అమలు చేయడం వైసీపీ పార్టీకి చెంపదెబ్బ మోగినట్లేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే ఇచ్చిన హామీలపై ప్రధానంగా దృష్టి సారించారన్నారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గురించి మాట్లాడటం చూస్తే హాస్యాస్పదంగా ఉందన్నారు. తనతోటి నాయకుడైన వల్లభనేని వంశీ కౌరవ సభలో చేసిన వ్యాఖ్యలు అయిదేళ్ళ తర్వాత మేయర్ కు గుర్తుకు రావడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. నగర మేయర్ టీడీపీ డివిజన్లలో రోడ్లు వేయనీకుండా అడ్డుకొన్నారన్నారు. టీడీపీ ఫ్లెక్సీలు కూడా కట్టుకోలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు.

వల్లభనేని వంశీ చేసిన వ్యాఖ్యలను ఆయన నిజంగా మనస్ఫూర్తిగా తప్పు పడితే, వైసీపీ పార్టీకి రాజీనామా చేసి ఆయన నిబద్ధత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.




రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితని వారి స్వగ్రహంలో విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలిసిన సిద్ధార్ధ వాకర్స్

విజయవాడ,మహానాడు:

సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీలోని సిద్దార్థ వాకర్స్ క్లబ్ సెక్రటరీ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వాకర్స్ సభ్యులు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాద పూర్వకంగా కలిసి పుస్తకాలు,పెన్నులు అందజేశారు.. గురునానక్ కాలనీలోని



విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె.శ్రీనివాస శేఖర్, నరసింహారావు, కార్యవర్గ సభ్యులు అమరేంద్ర బాబు, నాగభూషణం పాల్గొన్నారు.

## పసికూనుల ప్రాణాలు తీస్తున్న రష్యా సైన్యం


◆ చిన్నారుల ఆసుపత్రిపై దాడి ◆41 మంది మృతి

**కీవ్:** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా భీకర దాడులు చేస్తోంది. సోమవారం కీవ్‌లోని చిన్నారుల ఆసుపత్రిపై క్షిపణితో దాడి చేసింది. ఈ దాడిలో చిన్నారులతో సహా 41 మంది చనిపోయారు. 170 మందికి పైగా గాయపడ్డారు. వివిధ నగరాల్లో రష్యా చేసిన దాడుల్లో 100కు పైగా భవనాలు నేలమట్టం అయ్యాయి. దాడి సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ పోలండ్‌లో ఉన్నారు. నాటో సమ్మిట్ కోసం ఆయన వాషింగ్టన్‌కు వెళ్లే సమయంలో దాడి జరిగింది.



## మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తునిపై ఐజీకి ఫిర్యాదు చేసిన సుధాకర్

గుంటూరు,మహానాడు:



ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చిన సామాన్య పౌరుడు అయిన సుధాకర్‌పై తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, వారి అనుచరులు దాడికి దిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ దాడికి సంబంధించి తెనాలికి చెందిన సుధాకర్ గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠికి సోమవారం ఫిర్యాదు చేశారు. తనపై దాడికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులపై దర్యాప్తు వేగవంతం చేయాలని కోరారు. స్పందించిన ఐజీ తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు బాధితుడు తెలిపారు. హత్యాప్రయత్నం సెక్షన్ జోడించాలని ఐజీకి విన్నవించినట్లు సుధాకర్ చెప్పారు.

## ఐసీసీ ఛైర్మన్‌గా జై షా?

**ఢిల్లీ,మహానాడు:** ఐసీసీ ఛైర్మన్‌గా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తనయుడు జై షా పోటీ చేసే అవకాశం ఉందని క్రిక్ బజ్ తాజాగా కథనాన్ని ప్రచురించింది. ఈ ఏడాది నవంబరులో జరిగే ఛైర్మన్ ఎన్నికల్లో ఒకవేళ పోటీకి దిగితే ఎదురు లేకుండా ఎన్నికవుతారని అంచనా వేసింది. 2009లో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా షా క్రికెట్ అడ్మినిస్ట్రేషన్ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఐసీసీ కార్యకలాపాల్లో సమూల మార్పులు చేయాలని ఆయన భావిస్తున్నట్లు పేర్కొంది.



# రైతు బజార్లలో తగ్గించిన ధరలకు కందిపప్పు, బియ్యం

◆ గురువారం నుంచి ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయాలు

◆ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ,మహానాడు:

నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించి గురువారం నుంచి రైతు బజార్లలో విక్రయిస్తారని రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

విజయవాడలోని సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయంలో హోల్ సేల్ వర్తకులు, మిల్లర్లు, సరఫరాదారులతో మనోహర్ సమావేశమయ్యారు. ధరల స్థిరీకరణ, నియంత్రణ గురించి విస్తృతంగా చర్చించారు.




రాష్ట్రంలో నిత్యావసర సరకులను ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచడం, వారికి ఉపశమనం కలిగించడం అవసరమని మనోహర్ తెలిపారు.

బహిరంగ మార్కెట్లో కిలో రూ.181 ఉన్న కందిపప్పు రూ.160, బియ్యం రూ.52.40 ఉంటే రూ.48కీ, స్టీమ్డ్ బియ్యం రూ.55.85 ఉంటే రూ.49 చొప్పున విక్రయిస్తారు. రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం తగ్గించిన ధరలకు విక్రయించాలని నిర్ణయించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎం.డి.వీరపాండ్యన్ పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక రాష్ట్ర ప్రగతికి బాట

◆ టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్

గుంటూరు, మహానాడు:

ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తూ ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ అన్నారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమల్లోకి తీసుకొచ్చారన్నారు. ఉచిత ఇసుక పాలసీ అమలు...బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉండాలన్నదే టీడీపీ విధానం అని అన్నారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని ఆరోపించారు. ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారని మండిపడ్డారు. వైసీపీ నేతలు స్వయంగా ఇసుకాసుర అవతారం ఎత్తి దోచుకున్నారు. వైసీపీ నేతలు మింగేసిన



ఇసుకతో దాదాపు 10 లక్షల పైగా ఇల్లు కట్టుకునే వారని, వారి అవినీతి ఏ స్థాయిలో అవినీతి చేశారు అర్థం చేసుకోవచ్చన్నారు.

పారదర్శకత ముందు చూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు శాండ్ పాలసీ రూపొందించారన్నారు. ఉచిత ఇసుక విధానం వల్ల ఎన్నో లక్షల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడమే కూటమి లక్ష్యమన్నారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

◆ మామ్ డైరెక్టర్ దరువూరి శ్రావ్య

నరసరావుపేట, మహానాడు:

విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా సాగాలని మామ్ (MAM) మహిళా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య అన్నారు. నరసరావుపేటలోని మామ్ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో "ఛాలెంజెస్ ఇటీ ఇండస్ట్రీ" అనే అంశంపై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించినట్లు శ్రావ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త టెక్నాలజీ ఎ1 సైబర్ సెక్యూరిటీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డేటా సైన్స్ ప్రాముఖ్యత వివరించారు. ఈ వర్కుషాప్‌కు రిసోర్స్ పర్సన్స్‌గా హైదరాబాద్‌కి చెందిన అటాయ్ (ATAI) ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన డైరెక్టర్ గుత్తా సతీష్ క్విస్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ హిమబిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఐటి రంగంలో ఉద్యోగ అవకాశాలు ఎదురవుతున్న సమస్యల గురించి పూర్తిగా విద్యార్థునులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ సాధినేని రామారావు మాట్లాడుతూ ఇండస్ట్రీలో వస్తున్న రివల్యూషన్ గురించి వివరించారు.



అనంతరం వర్కుషాప్ కన్వీనర్ ప్రొఫెసర్ రవిశంకర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో వస్తున్న అవకాశాలు, వాటి చాలెంజెస్ గురించి మాట్లాడారు.

కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు రిసోర్స్ పర్సన్స్‌ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినికి మంచి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేకూర్చడమే తన ధ్యేయమని విద్యార్థులకు తెలియజేశారు.

# ఇసుకను సక్రమంగా పంపిణీ చేయండి

- మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు, మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుకను సక్రమంగా పంపిణీ చేయాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆయన మంగళవారం గుంటూరు జిల్లాలోని కొల్లిపర, మున్నంగి ఇసుక స్టాక్ పాయింట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉచిత ఇసుక పంపిణీలో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అవకతవకలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.






## ఏ.సీ.బీ.కి చిక్కిన ఎస్సై, జర్నలిస్టు


మెదక్, మహానాడు:

లంచం తీసుకుంటుండగా ఓ ఎస్సైని ఏ.సీ.బీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.మధ్యవర్తిగా వ్యవహరించిన ఓ జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ స్టేషన్ ఎస్సై ఆనంద్ గౌడ్ ఇసుక తరలిస్తున్న ఓ టిప్పర్ ను పట్టుకున్నాడు. స్వాధీనంలో ఉన్న టిప్పర్ ను ఇవ్వడానికి 20 వేల రూపాయలు డిమాండ్ చేసాడు. బిక్కనూర్‌కు చెందిన మెట్రో ఈవినింగ్ జర్నలిస్టు మస్తాన్ మధ్యవర్తిగా ఉన్నాడు.బాధితుడి "పిర్యాదు" మేరకు ఏ.సీ.బీ అధికారులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు

## ఈనెల 18 నుంచి డీఎస్సీ పరీక్షలు

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు యథాతథంగా ఉంటాయని తెలంగాణ విద్యాశాఖ వెల్లడించింది. ఈ నెల 18వ తేదీ నుంచి



ఆగస్ట్ 5 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ నెల 11 సాయంత్రం ఐదు గంటల నుంచి హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపింది. వరుసగా పోటీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో చదువు కోవడానికి సమయం సరిపోదని అభ్యర్థులు అంటున్నారు. అయితే డీఎస్సీ యథాతథంగా నిర్వహించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది.

## ఆ కుట్రలు చేస్తే టీడీపీ గల్లంతవుతుంది

◆ చంద్రబాబుపై విజయశాంతి వ్యాఖ్యలు

హైదరాబాద్,మహానాడు:

ఏపీ సీఎం చంద్రబాబుపై విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం వచ్చారని అంతా అనుకున్నారు. కానీ టీడీపీ ప్రయోజనాలే రహస్య అజెండాగా ఉండేమోనన్న అనుమానం కలుగుతుంది. అలాంటి కుట్రలు చేస్తే ఆ పార్టీ పూర్తిగా గల్లంతు అవుతుంది" అని పేర్కొన్నారు. దీంతో ఆమె ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 10, జులై 2024

# మెగా డీఎస్సీ ఎక్కడ? సీఎంగారూ!

- సీఎం రేవంత్ రెడ్డిపై ట్విట్టర్‌లో కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, మహానాడు:

మెగా డీఎస్సీ ఎక్కడ? ముఖ్యమంత్రి గారూ.. తొలి కేబినెట్ లోనే 25 వేలతో మెగా డీఎస్సీ అని మీరిచ్చిన మాట ఏమైంది ? అంటూ తెలంగాణ బీఆర్ఎస్ నేత కేటీఆర్ ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తొమ్మిది నెలలు కావస్తున్నా.. లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన మీ కాంగ్రెస్ సర్కారుకు వినపడటం లేదా? మీరు కొలువుదీరితే సరి పోతుందా? యువతకు కొలువులు అక్కర్లేదా ?

గతంలో మీరు ఉస్మానియా విద్యార్థులు అడ్డ మీద కూలీల్లాంటి వారని ఎగతాళి చేశారు. తిన్నది అరిగేదాకా అరిచే బీరు బిర్యానీ బ్యాచ్ అని బద్నాం చేశారు. సిద్ధాంతం, ఆలోచన లేని ఆవారా టీమ్ అని అవహేళన చేశారు. అధికారంలోకి వచ్చాక నేడు అదే ఉస్మానియా యూనివర్సిటీని రణరంగంగా మార్చారు.

డీఎస్సీ అభ్యర్థులపై పోలీసులను ప్రయోగించి అణచివేస్తున్నారు. వందల మందిని అన్యాయంగా అరెస్ట్ చేసి అక్రమ కేసులు పెడుతున్నారు. కనీసం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారు. గుర్తుపెట్టుకోండి.. ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశ సరిహద్దుల్లో లేదు. మరెందుకు ఇన్ని బలగాలు, ఎందుకు ఇంతటి నిర్బంధం.



మళ్లీ ఉద్యమం నాటి పరిస్థితులను ఎందుకు కల్పిస్తున్నారు. నిత్యం పోలీసుల బూట్ల చప్పుళ్లతో ఎందుకు కలవరపెడుతున్నరు. డీఎస్సీ అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

# కార్మికుల వలసలకు జగనే కారణం

- ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు

ప్రత్తిపాడు, మహానాడు:

భవన నిర్మాణ కార్మికుల వలసలకు జగనే కారణమని ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు అన్నారు. ఉచిత ఇసుక విధానంపై ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించారన్నారు. 2014 లో ఉచిత ఇసుక వలన 14 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కలిగింది. కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక పథకాన్ని తొలగించారు. దాంతో ఎంతోమంది భవన నిర్మాణ కార్మికులు వలస బాట పట్టారు. జగన్ మోహన్ రెడ్డి జేపీ సంస్థకు ఐదువేల కోట్లు దోచి పెట్టారు. వైసీపీ నాయకులు దాచుకున్న ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకుని ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఉచిత ఇసుక విధానం వలన ఎన్నో లక్షల కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది. మా ప్రభుత్వానికి ఎలాంటి కక్ష సాధింపు ఆలోచన లేదు. కేవలం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం



వదిలిపెట్టదు. ఎక్కడ ఉన్నా పట్టుకొస్తాం.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకే వైసీపీ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు గుంటూరు ఛానల్ పొడిగింపు యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టామని ఆంజనేయులు తెలిపారు.

# పెద్దిరెడ్డిపై ఎస్పీకి ఫిర్యాదు

- మోసం చేశాడంటూ బాధితుడి గగ్గోలు

తాడికొండ, మహానాడు:

మాజీ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై గ్రీవెన్స్‌లో గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు అందింది. ఈ సందర్భంగా తాడికొండ నియోజకవర్గం వేములూరిపాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ షేక్ జహంగీర్ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగనన్న శాశ్వత భూహక్కు రక్షణ చట్టం సర్వేకి సంబంధించి ఏపీఎండీసీ వారు 2022 అక్టోబర్ 21న లక్ష సర్వే స్టోన్ సప్లై చేయడానికి వర్క్ ఆర్డర్ ఇచ్చారు. లక్ష స్టోన్స్ ఆర్డర్ కంప్లీట్ చేసిన తర్వాత, మరలా ఫిబ్రవరి 28 2023న 5 లక్షల సర్వే స్టోన్స్ సప్లై చేయుటకు వర్క్ ఆర్డర్ ఇచ్చారు.

స్టోన్స్ ఆర్డర్‌కు సంబంధించి చిలకలూరి పేట మండలం మద్దిరాల గ్రామంలో ఆరు గ్రానైట్ కంపెనీ లకు 17 లక్షల 50 వేల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చా. ప్రస్తుతం నా దగ్గర 50 వేల సర్వే స్టోన్స్ స్టాక్ ఉన్నాయి.గత ప్రభుత్వ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏపీ సెక్రటేరియట్‌లో మీటింగ్ పెట్టి నా దగ్గర సర్వే స్టోన్స్ తీసు కోవద్దని గనుల శాఖ అధికారులకు చెప్పారు. మీటింగ్ లో ఆయన దగ్గరకు వెళ్లి, నా దగ్గర 50,000 స్టోన్స్ స్టాక్ ఉన్నా యని చెప్పగా ఆయన ఎటువంటి సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వెళ్ళిపోయాడు. ఈ విషయమై ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డిని అడిగితే నేనేమీ చేయలేనని బదులిచ్చారు. నన్ను ఆర్థికంగా, మానసికంగా చాలా ఇబ్బందులకు గురిచేశారు. మా దగ్గర ఉన్న సర్వే స్టోన్స్ తీసుకోకుండా రాజస్థాన్ నుంచి సాండ్ స్టోన్స్ కాంట్రాక్టర్ మై స్టోన్ కంపెనీ ద్వారా 20 లక్షలు స్టోన్స్ తెప్పించారు. జరిగిన మోసానికి సరైన న్యాయం చేయాలని గుంటూరు ఎస్పీకి విన్నవించుకున్నాను.

అలాగే మాజీ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డి నుంచి నాకు ప్రాణహాని ఉంది. వారి నుంచి రక్షణ కల్పించాలని ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

# వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

- అరెస్టు నుంచి తాత్కాలిక రక్షణ కల్పించేందుకు నిరాకరణ

అమరావతి, మహానాడు :

మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై మూకుమ్మడి దాడి కేసులో అరెస్టు నుంచి తాత్కాలిక రక్షణ కల్పించాలని కోరుతూ వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డి చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. పూర్తి వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది (జీపీ) కేఎం కృష్ణారెడ్డి కోరడంతో విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్కే కృపాసాగర్ సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అంతకుముందు పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్రెడ్డి వాదనలు వినిపించారు. మూడేళ్ల కిందట నమోదైన కేసును తెరపైకి తెచ్చి అరెస్టులు చేస్తున్నారన్నారు. పిటిషనర్‌కు అరెస్టు నుంచి తాత్కాలిక రక్షణ కల్పించాలని కోరారు. పోలీసుల తరఫున జీపీ కృష్ణారెడ్డి వాదనలు వినిపించారు. తెదేపా పార్టీ కార్యాలయంపై 2021లో



వైకాపా నేతల కనుసన్నల్లో మూకుమ్మడి దాడి చేశారన్నారు. అప్పట్లో కేసు నమోదు చేసినా.. దర్యాప్తులో పురోగతి లేదన్నారు. ప్రస్తుతం దర్యాప్తు మొదలు పెట్టేసరికి బెయిలు కోసం హైకోర్టును ఆశ్రయిస్తున్నారన్నారు. అరెస్టు నుంచి రక్షణ ఇవ్వొద్దని కోరారు.

# ప్రిన్సిపల్ దారుణ హత్య

**అసోం:** ఏపీలోని ఒంగోలుకు చెందిన రాజేష్ అసోంలో దారుణ హత్యకు గురయ్యారు. రాజేష్ అసోంలోని శివసాగర్ లోని ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్, లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థికి కెమెస్ట్రీలో తక్కువ మార్కులు రావడంతో పాటు ప్రవర్తన బాలేదని మందలించారు. దాంతో ఆ విద్యార్థి కక్ష పెంచుకున్నాడు. రాజేష్ క్లాస్ చెబుతున్న సమయంలో ఆ విద్యార్థి కత్తితో దాడి చేశాడు. ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో రాజేష్ మరణించారు.







# తెలుగు వారందరూ బాగుండాలని కోరుకున్నా

- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణ మంత్రులు

విజయవాడ, మహానాడు:

ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండే విధంగా అమ్మవారిని కోరినట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని భట్టి విక్రమార్క తోపాటు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సిడబ్ల్యుసి సభ్యులు రుద్రరాజులు సందర్శించారు. ఆలయ ఈవో, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా యంత్రాంగం ఆలయంలో వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు మల్లయ్య శాస్త్రి, వేద పండితులు అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో తెలంగాణ రాష్ట్రం విలసిల్లాలని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. వేద ఆశీర్వచనం అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ..

ఎన్నో ఆశలు ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సమగ్ర అభివృద్ధి చేయడానికి అమ్మవారు ఆశీర్వదించాలని వేడుకున్నాను. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండే విధంగా అమ్మ దీవించాలని కోరాను. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని కనుకదుర్గమ్మను వేడుకున్నానని భట్టి తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు పూర్వ వైభవం

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ పంపిణీ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు పూర్వ వైభవం వచ్చిందని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని



మార్కాపురం రోడ్డు భ్రమర టౌన్షిప్ వద్ద ఇసుక డంపింగ్ యార్డులో ఇసుక పంపిణీని మంగళవారం ఎమ్మెల్యే జీవి ప్రారంభించారు. నియోజకవర్గంలో ఇంటి నిర్మాణాలు



చేపడుతున్న పేదలకు ఉచితంగా ఇసుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీ ద్వారా భవన నిర్మాణ కార్మిక రంగానికి న్యాయం జరిగిందని, నిర్మాణ రంగానికి పూర్వవైభవం వచ్చిందన్నారు. అనంతరం ఈపూరు మండలం వనికుంట గ్రామంలో గ్రావెల్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అస్తమించిన సంధ్య!

శ్రీకాకుళం, మహానాడు:



దత్తత తీసుకొని అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. చక్కని చదువులమ్మ ఒడిలో చదువుకొని, 19 ఏళ్లకే ఉద్యోగం సైతం సాధించింది. కానీ చివరకు పెంచిన బంధాన్ని కూడా తెంచుకొని అనంత లోకాలకు చేరుకుంది ఆ బంగారు తల్లి. హృదయాల్ని కలచివేసే ఈ సంఘటన శ్రీకాకుళం జిల్లా కొత్తవలసలో చోటు చేసుకుంది. సీతంపేటకు చెందిన శ్రీను, పద్మ దంపతులకు పిల్లలు లేరు. దాంతో కొన్నేళ్ల క్రితం సంధ్య (19) అనే యువతిని దత్తత తీసుకున్నారు. కంచరపాలెంలోని ఐటీఐ కళాశాలలో పాలిటెక్నిక్ పూర్తి చేసింది. క్యాంపస్ సెలక్షన్‌లో సంధ్య ఉద్యోగం కూడా సాధించింది. ప్రయోజకు రాలైన కూతురు తమను చూసుకుంటుందని దంపతులు భావించారు. అయితే కొన్ని రోజుల క్రితం సంధ్య అనారోగ్యానికి గురైంది. దాంతో ఇంటి వద్దే ఉంటుంది. బంధువులు ఇంటికి దంపతులు వెళ్లడంతో.. ఇంట్లో ఒంటరిగా ఉన్న సంధ్య ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆ ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి.. సంధ్య మృతికి గల కారణాలు తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు.



# గాయని ఉషా ఉతుప్ భర్త కన్నుమూత

**కలకత్తా:** ప్రముఖ గాయని ఉషా ఉతుప్ ఇంట విషాదం నెలకొంది. ఆమె భర్త జానీ చాకో (78) గుండెపోటుతో సోమవారం రాత్రి కన్ను మూశారు. కలకత్తాలోని తన నివాస ములో టీవీ చూస్తున్న సమయంలో జానీకి ఛాతిలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. కాగా, ఉషా ఉతుప్ తెలుగులోనే కాకుండా హిందీ, మలయాళం, తమిళ, కన్నడ, బెంగాలీ భాషల్లో ఎన్నో పాటలు ఆలపించింది.



# ఉచిత ఇసుకతో సంబరాల్లో కార్మికులు

గుంటూరు, మహానాడు:

ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుకను అమలు చేస్తున్న నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ భవన నిర్మాణ కార్మికులు సంబరాలు జరుపుకుంటున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి భవన నిర్మాణ కార్మికులతో సంబరాల్లో పాల్గొన్నారు. కార్మికులు ఎమ్మెల్యే గళ్లా మాధవికి స్వీట్స్ తినిపించి ఆనందాన్ని వెలిబుచ్చారు.

# అమెరికాలో హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్న నలుగురు తెలుగు వారు అరెస్ట్

**అమెరికా:** గిన్స్‌బర్గ్ లేన్‌లోని ఒక ఇంటిలో అపస్మారక స్థితిలో ఉన్న పన్నెండు మంది కంటే ఎక్కువ మంది యువతులను కనుగొన్న ప్రిన్స్టన్ పోలీసులు. హ్యూమన్ ట్రాఫికింగ్ ఆపరేషన్‌లో 100 మంది కంటే ఎక్కువ వ్యక్తులు భాగమై ఉంటారని, వారిలో సగానికి పైగా బాధితులను గుర్తించామని తెలిపిన పోలీసులు. హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్న చందన్ దసిరెడ్డి (24), ద్వారక గుండా (31), సంతోష్ కట్కూరి (31), మరియు అనిల్ మాలే (37) అనే వ్యక్తులను ప్రిన్స్టన్ పోలీసులు అరెస్టు చేశారు.



09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 10, జులై 2024



### అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే

## మంచి సందేశాత్మక చిత్రం.. 'భారతీయుడు 2'

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం విడుదల కానుంది.
ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు చిత్రయూనిట్ సోమవారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ మీడియా సమావేశంలో.. కమల్ హాసన్ మాట్లాడుతూ.. 'తెలుగు ప్రేక్షకులే నన్ను స్టార్‌ను చేశారు. తెలుగులోనే నాకు క్లాసిక్ హిట్స్ ఉన్నాయి. భారతీయుడు 2లో సేనాపతి చెప్పే డైలాగ్స్ అన్నీ కూడా సమాజంలోంచి వచ్చినట్టే ఉంటాయి. రెండు వేళ్లు మడత పెట్టడం అంటే.. ఒకటి ఓటు వేసేది.. రెండోది మన బాధ్యతది చెప్పేది. సాంగ్, ఫైట్స్ ఉన్నాయా? అని డిస్ట్రిబ్యూటర్లు అడుగుతుంటారు. అవన్నీ ఇందులో ఉంటాయి. కానీ డిఫరెంట్‌గా ఉంటాయి. నేను గురువు అని సిద్దార్థ్ ప్రతీ సారి చెబుతుంటాడు. అవే మాటలు నేను శివాజీ గణేశన్ గారికి చెబుతుండేవాడిని. సిద్దార్థ్, నేను ఒక ఏకలవ్య శిష్యులం. ఇంకా కమల్ హాసన్ లాంటి వారు రావాలి.. సిద్దార్థ్ లాంటి వారు వస్తూ ఉండాలి. ఇండస్ట్రీకి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలి. భారతీయుడు 2 చిత్రాన్ని అందరూ వీక్షించండి. ఈ సినిమాలోని మెసెజ్ అందరికీ చేరాలి. అందుకోసం మీడియా మాకు సహకరించాలి. ఈ సినిమాను జనాల వరకు తీసుకెళ్లండి. జూలై 12న మా చిత్రాన్ని థియేటర్లో చూడండి' అని అన్నారు.




## 'కళింగ' ఫస్ట్ లుక్

ప్రస్తుతం ఆడియెన్స్ టేస్ట్ మారిపోయింది. రొటీన్ మాస్ మసాలా కమర్షియల్స్ కంటే కంటెంట్, కాన్సెప్ట్ సినిమాలను చూసేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో సూపర్ హిట్ 'కిరోసిన్' ఫేమ్ ధృవ వాయు మరో కొత్త కాన్సెప్ట్ బేస్డ్ సినిమాతో రాబోతున్నారు. ధృవ వాయు ఈ 'కళింగ' చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడమే కాకుండా దర్శకత్వం వహిస్తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. లెజెండరీ రైటర్ వి విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమా టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ని విడుదల చేసి టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. కళింగ అనే టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తుంటే ఏదో ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతోన్నట్టుగా కనిపిస్తోంది.

## పేక మేడలు ట్రైలర్ లాంచ్




పేక మేడలు సినిమాతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్న వినోద్ కిషన్. గతంలో 'నా పేరు శివ', 'అంధగారం', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాల్లో నటించారు. అనూష కృష్ణ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకులు ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ఫస్ట్ సాంగ్, సెకండ్ సాంగ్ కు అనూహ్య స్పందన లభించింది. రీసెంట్ గా హీరో వినోద్ కిషన్ చేసిన వినూత్న ప్రమోషనల్ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈరోజు ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వినూత్న రీతిలో ప్రమోషన్స్ చేస్తూ సినిమా పైన అంచనాలను పెంచేస్తున్నారు. ఈ నెల 19న పేక మెడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ : మీడియా ప్రముఖుల ద్వారా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే సంఘటనలకి దగ్గరగా ఈ సినిమాను చూపిస్తున్నాం. ఫ్యామిలీలో ఉండే ఎమోషన్స్‌తో పాటు ఎంటర్టైన్మెంట్ ని కూడా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ నెల 19న ఈ సినిమా రిలీజ్ చేస్తున్నాం. మీడియా మరియు ప్రేక్షకుల సపోర్ట్ మా సినిమా పై ఉండాలని సినిమా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

### "తంగలాన్"

# ట్రైలర్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానం పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "తంగలాన్" సినిమా ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ నెల 10వ తేదీన "తంగలాన్" ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. "తంగలాన్" సినిమా కోసం విక్రమ్ మారిపోయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. "తంగలాన్" ట్రైలర్ పై కూడా మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.



### "డార్లింగ్" ట్రైలర్‌తో

## ఇంప్రెస్ చేస్తున్న నభా

గ్లామర్ తో పాటు పర్ ఫార్మెన్స్‌తో మెప్పించగల హీరోయిన్ నభా నటేష్. ఆమె తన మొదటి సినిమా నుంచే అన్ని వర్గాల ఆడియెన్స్ ను ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోనూ నభా అట్రాక్టివ్ లుక్స్ తో పాటు మంచి పర్ ఫార్మర్ అనే పేరు తెచ్చుకుంది. ఆమె లేటేస్ట్ మూవీ డార్లింగ్ ట్రైలర్ రీసెంట్‌గా రిలీజైంది. ఈ ట్రైలర్ లో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న అమ్మాయిగా నభా నటేష్ చూపిన నటన అందరి ప్రశంసలు అందుకుంటోంది. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో గెస్ట్‌గా వచ్చిన హీరో విశ్వక్ సేన్, డైరెక్టర్ అశ్విన్ రామ్ డార్లింగ్ సినిమా పట్ల నభా చూపించిన డెడికేషన్ ను అప్రిషియేట్ చేశారు. రెండేళ్ల కిందట యాక్సిడెంట్‌కు గురైన నభా ఆ ప్రమాదం నుంచి తేరుకుని మళ్లీ స్క్రీన్ మీద అంతే ఎనర్జిటిక్‌గా కనిపించడం అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. నభా నటేష్ మాట్లాడుతూ – ప్రమాదం జరిగిన తర్వాత ఎలాంటి మూవీ చేయాలని ఆలోచిస్తున్న టైమ్ లో డార్లింగ్ ఆఫర్ నా దగ్గరకు వచ్చింది. ఇలాంటి పాత్రలో నటించాలనేది నా డ్రీమ్. అని చెప్పింది. ప్రియదర్శితో కలిసి నభా నటేష్ లీడ్ రోల్‌లో నటించిన డార్లింగ్ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించారు. డార్లింగ్ సినిమా ఈ నెల 19న విడుదల కానుంది.





## "ఆదిపర్వం" సాంగ్ లాంచ్

మంచులక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సినిమా "ఆదిపర్వం". శివకంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రావుల వెంకటేశ్వర రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు కన్నడ, హిందీ, తమిళ, మలయాళంలో పీరియాడిక్ డ్రామాగా "ఆదిపర్వం" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆదిపర్వం" సినిమా త్వరలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా సాంగ్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ – "ఆదిపర్వం" లాంటి భారీ చిత్రాన్ని ఇంత త్వరగా సీజీ వర్క్ తో సహా కంప్లీట్ చేస్తారని నేను అనుకోలేదు. ఈ సినిమాకు ఒక భగీరథ ప్రయత్నం చేశారు మా దర్శకుడు సంజీవ్ గారు. ఆయన థ్యాంక్స్ చెబుతున్నా. టీమ్ అంతా ప్యాషన్ తో కష్టపడి పనిచేశారు. నేను లాస్ట్ ఇయర్ మొత్తం గాలిలోనే రోప్స్ పై స్టంట్స్ చేస్తూ ఉన్నాను. అంత యాక్షన్ చేయించారు ఈ సినిమాకు. మూడు లొకేషన్స్‌లో వర్క్ చేశాను. "ఆదిపర్వం" టీమ్ అందరికీ థ్యాంక్స్. ఇలాంటి సోషియో ఫాంటసీ కథల్ని ప్రేక్షకులకు చూపిస్తున్నాం అంటే అది మన నేల గొప్పదనం. ఈ శక్తవంతమైన గడ్డ మీద ఉన్నాం కాబట్టే ఇలాంటి నేపథ్యాలతో సినిమాలు చేయగలుగుతున్నాం. ఔట్ ఆఫ్ ది వరల్డ్ క్యారెక్టర్స్ కథలు అంటే నా దగ్గరకే వస్తున్నారు. రీసెంట్ గా యక్షిణి వెబ్ సిరీస్ చేశాను. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు "ఆదిపర్వం" చేశాను అన్నారు.

## జూలై 26న 'కేస్ నం. 15'



అజయ్, రవిప్రకాశ్, హర్షిణి, మాండవియా సెజల్, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'కేస్ నం. 15'. బీజీ వెంచర్స్ పతాకంపై స్వీయదర్శకత్వంలో తడకల వంకర్ రాజేశ్ రూపొందించిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా తడకల వంకర్ రాజేశ్ మాట్లాడుతూ – "సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించిన చిత్రం ఇది. బలమైన కథాశంతో తెరకెక్కించిన ఈ చిత్రంలోని సన్నివేశాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి. అజయ్‌కి మంచి పేరు వస్తుంది. రవిక్రాశ్ ఓ డిఫరెంట్ పోలీసాఫీసర్ పాత్ర చేశారు. ఈ చిత్రానికి జాన్ మంచి సంగీతం ఇచ్చారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144